వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టికలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

మీ లక్ష్మీ దీపపు ఒత్తులు
కార్తీక దామోదర స్వామి కొరకు
ఆర్డర్ చేయండి
నేరుగా మీ ఇంటికే అందించ
బడతాయి
పువ్వు ఒత్తులు..కాడ
ఒత్తులు..365
ఒత్తులు..కమలం ఒత్తులు
9248547596 సంకోట
Speed Post and APSRTC
DOOR DELIVERY....48 to
72 hours లో

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 50 విశాఖపట్నం, 27 నవంబరు 2022 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

గ్రామ స్వరాజ్యాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నాం: జగన్

రాజ్యాంగంలో చెప్పిన గ్రామస్వరాజ్యాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి జగన్ చెప్పారు. దేశంలోనే తొలిసారిగా గ్రామ సచివాలయాలు, గ్రామ వలంటీర్ల వ్యవస్థను అమలు చేస్తున్న తొలి ప్రభుత్వం మనదేనని వివరించారు. ఇప్పటి వరకు ఈ మూడున్నరేళ్ల కాలంలో ప్రత్యక్ష నగదు బదిలీ కింద ప్రజలకు అందించిన మొత్తం రూ.1,76,517 కోట్లుగా సీఎం జగన్ వెల్లడించారు. అదే సమయంలో తమ ప్రభుత్వ సామాజిక న్యాయం అమలు చేస్తున్న విధానాన్ని సీఎం వివరించారు. మంత్రివర్గం నుంచి క్షేత్ర స్థాయి వరకు ఏ వర్గాలకు ఏ పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చిందీ చెప్పుకొచ్చారు. గవర్నర్ సమక్షంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం - సామాజిక న్యాయం గురించి ముఖ్యమంత్రి వివరించారు.

తొలి ప్రభుత్వంగా గుర్తింపు రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం జగన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు నివాళి అర్పించారు. రాజ్యాంగం ప్రజాయుధంగా సీఎం పేర్కొన్నారు. విజయవాడ నడుమ 2023 ఏప్రిల్‌లోనే అంబేద్కర్‌గారి మహా విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు సీఎం వెల్లడించారు. ప్రభుత్వ బడుల్లో పేదలకు ఇంగ్లిష్ మీడియం మొదలు, బైలింగ్వల్ టెక్ట్‌బుక్స్, డిజిటల్ క్లాస్ రూమ్‌ల వరకు విద్యారంగంలో సంస్కరణల ద్వారా అందిస్తున్నామని వివరించారు. నామినేటెడ్ పదవులు, నామినేటెడ్ పనుల్లో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకంగా చట్టం చేసి అమలు చేసిన తొలి ప్రభుత్వమని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. అందులోనూ 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించిన మొట్టమొదటిది తమ ప్రభుత్వమేనని వెల్లడించారు. మహిళా సాధికారతకు అర్థం చెబుతూ.. జగనన్న అమ్మ ఒడి, వైయస్ఆర్ చేయూత, వైయస్ఆర్ ఆసరా, వైయస్ఆర్ సున్నావడ్డీ, 30 లక్షల ఇళ్ల పట్టాలు అక్కచెల్లెమ్మల పేరు మీద రిజిస్ట్రేషన్ వంటి వాటిని సీఎం వివరించారు.

35 నెలల కాలంలో 1.76 లక్షల కోట్ల పంపిణీ ఈ 35 నెలల పాలనలో ఒక్క డీబీటీ ద్వారానే లంచాలు, వివక్షకు తావు లేకుండా నేరుగా ప్రజలకు అందించిన మొత్తం ఇప్పటి వరకు రూ.1,76,517 కోట్లుగా ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇదే సమయంలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా అందించిన మొత్తం రూ.3,18,037 కోట్లు ఇచ్చినట్లు ప్రకటించారు. మంత్రి మండలిలో 75 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సామాజిక వర్గాలే ఉన్నారని వివరించారు. రెండు మంత్రివర్గాల్లోనూ 5గురికి డిప్యూటీ సీఎం పదవులు ఇస్తే.. అందులో నలుగురు (80శాతం) ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకే అవకాశం కల్పించామని ముఖ్యమంత్రి జగన్ చెప్పారు. శాసనసభ స్పీకర్‌గా బలహీనవర్గాలకు చెందిన వ్యక్తి, మండలి ఛైర్మన్‌గా ఎస్సీని నియమించడమే కాకుండా.. శాసనమండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా మైనార్టీకి చెందిన మహిళను కూర్చోబెట్టామన్నారు. సామాజిక న్యాయ చరిత్రలో ఇదొక సరికొత్త అధ్యాయంగా అభివర్ణించారు.

ఆ వార్గాలకు అన్నింటా ప్రాధాన్యం ఈ మూడు సంవత్సరాల్లో రాజ్యసభకు 8మందిని పంపితే.. అందులో నలుగురు బీసీలే. శాసనమండలికి అధికార పార్టీ నుంచి పంపిన 32 మందిలో 18 మంది నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలవారేనని ముఖ్యమంత్రి వివరించారు. ఇక, 13 జిల్లాల పరిషత్ ఛైర్మన్ పదవుల్లో 9 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకే కేటాయించిన ప్రభుత్వంగా చెప్పారు. మున్సిపల్ కార్పొరేషన్లలో 86 శాతం, మున్సిపాలిటీల్లో 69 శాతం,

(మిగతా 2లో)

జిల్లా పరిషత్‌లో సర్వసభ్య సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి,అల్లూరి జిల్లాలలో చాలా కాలంగా ఆపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ ఆ ప్రాంత ఎంపీపీలు, జడ్పిటిసిలు గళమెత్తారు. జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ సుభద్ర అధ్యక్షత శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పై చర్చ జరుగుతున్నప్పుడు అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు మాట్లాడుతూ సంవత్సపురం, మాకవరం గ్రామాల్లో జగనన్న కాలనీల కోసం లేఅవుట్లను కేటాయించామని అయితే వాటికి దగ్గరగానే క్వారీలు ఉన్నాయని, దీంతో మైనింగ్ అధికారులు అక్కడ ఇళ్ల నిర్మాణాలకి అడ్డగగులుతున్నారని అందువలన ఆ లేఅవుటను వేరే ప్రాంతానికి మార్చాలని కోరారు. కొన్ని కాలనీలకి అధికారులు విద్యుత్ సరఫరా చేయలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మరి కొంతమంది సభ్యులు లేచి స్టాండింగ్ కమిటీ సమావేశాలకు గృహ నిర్మాణశాఖ అధికారులు హాజరు కావడం లేదని మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ గృహ నిర్మాణ శాఖ పీడీ వచ్చి సమాధానం చెప్పాలని ఆదేశించారు. ఈ సమావేశానికి పీడీ హాజరు కాకపోవడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆయనకు వెంటనే మెమో జారీ చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. అలాగే ఈ సమావేశానికి హాజరుకాని అధికారులందరికీ కూడా మెమోలు జారీ చేయాలని ఆయన ఆదేశించారు. జగనన్న ఇళ్ల కాలనీలో లబ్ధిదారులు వారికి మంజూరైన స్థలాలను వేరే వాళ్ళకి అమ్మేసుకుంటున్నారని, దీన్ని నివారించి అర్హులైన వాళ్లకి ఆ స్థలాలను కేటాయించాలని సభ్యులు కోరారు. జడ్పిటిసి దొండా రాంబాబు మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించాలని కోరారు. అర్హత లేకపోయినా స్థలాలు పొందిన వారిపై చర్యలు తీసుకొని అర్హులకు న్యాయం చేయించారు. బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ రాంబిల్లి దగ్గర నిర్మిస్తున్న నేవల్ ఆల్టర్నేటివ్ అపరేషన్ బేస్ వలన స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారని అక్కడి ఏడు గ్రామాల ప్రజలు చాలాకాలంగా నిరసనలు తెలియజేస్తున్నా, పట్టించుకోపటం లేదని ఆయన ఆవేద వ్యక్తం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు నావెల్ అధికారులతో ఈ సమస్యపై చర్చించిన ఫలితం లేకుండా పోయిందని, ఇక్కడ పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని మంత్రి అమర్నాథ్ ను కోరారు. రాష్ట్ర స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు కేంద్ర ప్రభుత్వం వెళ్లి ఈ సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అనకాపల్లి మండలంలో కొన్ని పాఠశాలలో విద్యార్థులకు అందించే తాగునీరు అప్రశుభ్రంగా ఉంటోందని, రోజు వాటర్ ట్యాంకులను శుభ్రం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై మంత్రి అమర్నాథ్ స్పందిస్తూ, నాడు-నేడు పథకం కింద పాఠశాలల అభివృద్ధిని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఇటువంటి తరుణంలో పాఠశాలలో శుభ్రమైన నీరు లభించకపోవడం అశ్చర్యకరంగా ఉందని, వెంటనే ప్రజాప్రతినిధులు పాఠశాలకు వెళ్లి తనిఖీలు చేయాలని మంత్రి అమర్నాథ్ సూచించారు. దీనిపై సభ్యులు ఒక్కరొకరిగా లేచి తమను పాఠశాలల్లోకి అనుమతించడం

(మిగతా 2లో)

రాష్ట్రంలో వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ మిషన్ ఉపాధ్యక్షులు ఎం.వి.ఎస్ నాగిరెడ్డి అన్నారు. జిల్లా పర్యటనకు శనివారం విచ్చేసిన వ్యవసాయ మిషన్ ఉపాధ్యక్షులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వ్యవసాయ మరియు అనుబంధ రంగాల భాగస్వామ్య పక్షాల ముఖాముఖి చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 20 జిల్లాల్లో పర్యటించామని, పార్వతీపురం మన్యం జిల్లా 21వ జిల్లా అన్నారు. వ్యవసాయ మిషన్ ఉన్నత స్థాయి సలహాలను ప్రభుత్వానికి అందిస్తుందని ఆయన చెప్పారు. ప్రత్యేక బాధ్యతతో ముఖ్య మంత్రి వ్యవసాయ మిషన్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇరుగుపొరుగు రాష్ట్రాల్లో జరిగిన కార్యక్రమాలు రాష్ట్రంలో జరుగుతుందని ఆయన వివరించారు. సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేసే అవకాశం ఎక్కువగా ఉన్న ప్రాంతమని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వివిధ పథకాల క్రింద రైతులకు గత మూడు సంవత్సరాలలో రూ.25,975 కోట్లు చెల్లించడం జరిగిందని, వ్యవసాయ అనుబంధ శాఖల క్రింద రూ.85,096 కోట్లు చెల్లించడం జరిగిందని ఆయన వివరించారు. రైతులకు, ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు అత్యంత సాన్నిహిత్యం ఉండాలని తద్వారా సమస్యలు సులభంగా పరిష్కారం అవుతాయని ఆయన చెప్పారు. ధాన్యంలో నాణ్యత ఉంటే సమస్య ఉండదని ఆయన చెప్పారు. వ్యవసాయ విధాన కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉండని ఆయన తెలిపారు. వెయ్యి కోట్ల రూపాయల గత బకాయిల పలన బిందు సేద్యం పరికరాలను అందించడంలో జాప్యం జరిగిందని ఆయన వివరించారు. ఏడాదికి దాదాపు 70 వేల హెక్టార్లు ఉద్యాన పంటలకు మారుతోందని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా అయిల్ పామ్, మామిడి, జీడి తదితర పంటలు ముందు వరుసలో ఉన్నాయని ఆయన వివరించారు. అనుకూలమైన ప్రాంతాలను గుర్తించి పంటలను వేయాలని సూచించారు. చిరు ధాన్యాలను గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా పండిస్తున్నారని చెప్పారు. మార్కెట్ కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. విలువ ఆధారిత చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పసుపు, టమాట, అరటికి కూడా మద్దతు ధరను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. పామాయిల్, వెదురుకి మంచి మార్కెట్ ఉందని నాగిరెడ్డి అన్నారు. గిరిజన ప్రాంతాల్లో 50 గిడ్డంగుల మంజూరుకు ప్రతిపాదన ఉందని ఆయన తెలిపారు. రైతులు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులు పాడిపంట కలిగి ఉండాలని ఆయన చెప్పారు. ఇంటికి ఒక దేశీయ ఆవు ఉండాలని ఆయన అన్నారు. వ్యవసాయం సమస్యలలో లేదని ఆయన చెప్పారు. పిల్లల్లో భూమిపై ఆసక్తిని పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 90 శాతం మందికి నవరత్నాలు అందుతున్నాయని నాగిరెడ్డి చెప్పారు. సమసమాజం స్థాపన

(మిగతా 2లో)

విదేశీ విద్యార్థులపై రిషి సునాక్ అంక్షలు..?

బ్రిటన్‌లో రిషి సునాక్ ప్రభుత్వాన్ని వలసలు కలవరపెడుతున్నాయి. దేశంలో వలసదారుల సంఖ్య నానాటికీ పెరుగుతుండటంతో.. దీన్ని నియంత్రించేందుకు కొత్త విధానాన్ని తీసుకురావాలని ప్రధాని సునాక్ యోచిస్తున్నారు. ఇందుకోసం విదేశీ విద్యార్థుల సంఖ్యను తగ్గించడంతో పాటు ఇతర మార్గాలను అన్వేషిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

"వలస వ్యవస్థను పటిష్టం చేసేందుకు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నాం. వలసదారుల సంఖ్యను తగ్గించేందుకు ప్రధాని సునాక్ పూర్తిగా కట్టుబడి ఉన్నారు" అని డౌనింగ్ స్ట్రీట్ అధికార ప్రతినిధి మీడియాతో అన్నారు. ఇందులో భాగంగానే యూకేకు వచ్చే విదేశీ విద్యార్థులపై కొన్ని ఆంక్షలు విధించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దగా ప్రాధాన్యం లేని డిగ్రీల కోసం వచ్చే విద్యార్థులు, డిపెండెంట్ వీసాలతో వచ్చే విద్యార్థులపై ఈ ఆంక్షలు ఉండే అవకాశముందట. అయితే ఈ ఆంక్షలు ఏంటి? 'ప్రాధాన్యం లేని' డిగ్రీలు అని వేటిని నిర్ణయిస్తారనే దానిపై ఆ అధికార ప్రతినిధి స్పష్టతనివ్వలేదు.

బ్రిటన్‌లో ఇటీవల వలసల సంఖ్య అమాంతం పెరిగింది. 2021లో 1.73లక్షల మంది వలసదారులు ఉండగా.. ఈ ఏడాదికి ఆ సంఖ్య 5లక్షలు దాటడం గమనార్హం. అయితే, అంతర్జాతీయ విద్యార్థుల్లో ఎక్కువ మంది భారతీయులే ఉన్నారు. దీంతో సునాక్ ప్రభుత్వం ఆంక్షలు విధిస్తే.. భారతీయులపైనే అధిక ప్రభావం ఉండే అవకాశముందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే, విదేశీ విద్యార్థుల సంఖ్యను తగ్గించడం ద్వారా వలసలను నియంత్రించడం అనేది చాలా క్లిష్టమైన ప్రక్రియ అని నిపుణులు చెబుతున్నారు. బ్రిటన్‌లో కొన్ని విశ్వవిద్యాలయాలు పూర్తిగా విదేశీ విద్యార్థులపైనే ఆధారపడి నడుస్తున్నాయి. ఒకవేళ ఆంక్షలు విధిస్తే.. ఆ యూనివర్సిటీలు దివాలా తీసే ప్రమాదం ఉందట.

కాగా.. ఈ వలసల విషయంలో యూకే ప్రభుత్వం విమర్శలు, వివాదాలు ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. గతంలో యూకే హోంమంత్రి సుయోల్లా

(మిగతా 2లో)

ఫిల్మ్ ఇండస్ట్రీలో మరో విషాదం



ముంబై: చలన చిత్ర పరిశ్రమలో మరో విషాదం చోటు చేసుకుంది. బాలీవుడ్ వెటరన్ నటుడు విక్రమ్ గోఖలే కన్నుమూశారు. ఆయన వయస్సు 82 సంవత్సరాలు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవలే పుణెలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. విక్రమ్ గోఖలే మృతి పట్ల పలువురు బాలీవుడ్ ప్రముఖులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సంతాపం తెలిపారు.

విక్రమ్ గోఖలే పుణేలో నివాసం ఉంటున్నారు. కొద్దిరోజుల కిందట తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆయను వెంటనే దీనానాథ్ మంగేష్కర్ ఆసుపత్రిలో తరలించారు. ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స అందించారు. మూడు రోజుల కిందట ఆయన ఆరోగ్యం పూర్తిగా విషమించింది. శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారాయన. రెండు రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సను అందించారు దీనానాథ్ మంగేష్కర్ ఆసుప్రతి డాక్టర్లు.

ఆయన ప్రాణాలను నిలబెట్టడానికి విశ్వ ప్రయత్నాలు చేశామని, అత్యాధునిక వైద్యాన్ని అందించామని డాక్టర్లు అన్నారు. వైద్యానికి ఆయన శరీరం స్పందించడం మానేసిందని వివరించారు. ఫలితంగా వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స చేశామని చెప్పారు. శుక్రవారం నిలకడగా

(మిగతా 2లో)

సమున్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమున్నత లక్ష్యాలతో యువత ముందుకు సాగాలని ఏయూ ఏసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఏయూ స్టూడెన్ట్స్ విభాగంలో నూతనంగా అభివృద్ధి చేసిన మౌళిక సదుపాయల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థినులతో కలసి లేడీస్ యెుటింగ్ హాలును ప్రారంభించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ భారత దేశానికి విలువైన సంపదగా మానవ వనరులు నిలుస్తాయన్నారు. ప్రపంచ దేశాలలో వృద్ధుల సంఖ్య పెరుగుతోందని, దీనికి భిన్నంగా భారత్‌లో యువత సంఖ్య పెరుగుతుండటం దేశానికి పెద్ద సంపదగా నిలుస్తుందన్నారు. విజయగాథలను పరిశీలిస్తే మధ్యతరగతి

(మిగతా 2లో)

నేవీ డే కి పకడ్బందీగా ఏర్పాట్లు గావించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): డిసెంబర్ 4వ తేదీన జరుగనున్న నేవీ డే కి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు గావించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు ,నేవీ అధికారులతో కలిసి రామకృష్ణ బీచ్ లో నేవీ డే ఏర్పాట్లను పరిశీలించారు . ఈ సందర్భంగా కలెక్టర్ వివిఐపి ల వేదికను పరిశీలించారు . ఎదురుగా గల రచ బిల్డింగ్ పరిసరాలు, వివిఐపి గ్రౌండ్స్ ను పరిశీలించి , అక్కడ పరిసరాలలో చెత్తను తొలగించాలన్నారు. వివిఐపి గ్రౌండ్ లో పార్కింగ్ కు ఏర్పాటును గావించాలన్నారు. రామకృష్ణ బీచ్ లో ప్రజల సౌకర్యార్థము గ్యాలరీలను ఏర్పాటు చేయాలన్నారు . అదేవిధముగా ప్రజలందరికీ వైకా విన్యాసాలు కనిపించే విదంగా ఎల్‌ఈడి స్క్రీన్ లను ఏర్పాటు గావించాలన్నారు .

ఈ కార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్

(మిగతా 2లో)

విజయవంతమైన పీఎస్‌ఎల్వీ- సి 54 రాకెట్

నెల్లూరు: శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి పీఎస్‌ఎల్వీ-సి 54 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈఓఎస్ శాట్-6తో పాటు 8 నానో ఉపగ్రహాలను.. పీఎస్‌ఎల్వీ- సి 54 రాకెట్ కక్ష్యలోకి విజయవంతంగా తీసుకెళ్లింది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ మాట్లాడుతూ.. ఓఎన్ శాట్ ఉపగ్రహాన్ని, పీఎస్‌ఎల్వీ సీ-54 రాకెట్‌ను విజయవంతంగా ప్రవేశ పెట్టిందన్నారు. సోలార్ ప్యానెల్స్ ఓపెన్ అయ్యాయన్నారు. నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహం చేరిందని సోమనాథ్ పేర్కొన్నారు. ఇంకా 8 ఉపగ్రహాలని కక్షలోకి ప్రవేశ పెట్టాల్సి ఉందన్నారు. వేగాన్ని తగ్గించి ఆర్బిట్‌లోకి ప్రవేశపెడతామన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తున్నది ఏపీ ప్రభుత్వం ఒక్కటే

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని బదుగు బలహీన వర్గాలను అన్ని రకాలుగా ఆదుకుంటున్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని, దీనికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దార్శనికతే కారణమని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, ఉమ్మడి విశాఖ జిల్లాల వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని స్థానిక మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అణగారిన వర్గాలు తలెత్తుకు తిరగాలని, అంబేద్కర్ ఎంతో దూర దృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. భారతదేశం ఇంత గొప్ప ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందటానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణం అని అన్నారు. మహిళలు కూడా పురుషులతో సమాన హక్కులు కలిగి ఉండే హక్కును రాజ్యాంగం ప్రసాదించిన విషయాన్ని సుబ్బారెడ్డి గుర్తు చేశారు. ధనికుల మాదిరి పేదలకు విద్యా వైద్యం అందించాలని అంబేద్కర్ అప్పట్లోనే గుర్తించి ఈ అంశాన్ని రాజ్యాంగంలో పొందుపరచడం ముదావహమని ఆయన అన్నారు.

2014-19 వరకు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన చంద్రబాబు నాయుడు రాజ్యాంగాన్ని ఏ విధంగా తూట్లు పొడిచాడన్న విషయాన్ని ప్రజలు గమనించి, గత ఎన్నికల్లో ఆయనని గద్దె దించి వైసీపీకి పట్టం కట్టారని సుబ్బారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జగన్మోహన్ రెడ్డి బదుగు, బలహీన వర్గాలకు అభివృద్ధి ఫలాలు సవరత్నాల రూపంలో ఇళ్ళ ముంగిటికే చేర్చుతున్నారని విద్య వైద్య రంగాల్లో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు ఇందుకు నిదర్శనమని సుబ్బారెడ్డి అన్నారు. దేశ, విదేశాల్లో ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలు మరింత మెరుగ్గా అమలు చేయడానికి జగన్మోహన్ రెడ్డిని ఆదరించే బాధ్యత ప్రజలపై ఉందని ఆయన అన్నారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ అణగారిన వర్గాలతో పాటు అందరికీ న్యాయం జరగాలన్న రాజ్యాంగ స్ఫూర్తిని జగన్మోహన్ రెడ్డి ఒకరే నిలబెట్టారని అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర చరిత్రలో దేశంలోని మరే రాష్ట్రంలో లేని విధంగా రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమేనని ఆయన అన్నారు. ప్రపంచంలోని ఏ దేశంలోని లేని గొప్ప రాజ్యాంగం మన దేశంలో ఉందని భారత ప్రజలందరూ అంబేద్కర్ కి రుణపడి ఉంటారని ఆయన అన్నారు. వెనుకబడిన తరగతులకు చెందిన బదుగురికి జగన్మోహన్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇవ్వటమే కాకుండా, వెనుకబడిన తరగతులకు చెందిన 56 మందిని ఆయా కార్పొరేషన్ చైర్మన్ లుగా నియమించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు మనకు ఎటువంటి వ్యవస్థలు లేవని, అటువంటి సమయంలో అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు.

మాజీ మంత్రి బాలరాజు మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి సమాన హక్కులు కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తిగా నిదర్శనం అన్నారు.

విశాఖ జిల్లా వైసీపీ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి తాను ఒక కార్యకర్తగా పనిచేస్తానని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు,ఎంపీలు మాజీ ఎంపీ, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

ఆదివారం 27-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
మార్గశిర మాసం

తిథి : బ. చవితి సా. 04.27
నక్షత్రం : పూర్వాషాఢ మ. 12.39
వర్జ్యం : మ. 07.58 ల 09.25

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

ఇప్పుడు ఏ నిబంధనలు లేవు: టీడీపీ నేత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆదాని డేటా సెంటర్‌కు ఇచ్చిన భూమి వైజాగ్ టెక్నో పార్క్‌గా పేరు మారిందని మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. కొత్త జీవో ఇచ్చి.. ఒకే రోజు సేల్ అగ్రిమెంట్, సేల్ డీడ్ ఎలా చేశారు? అని ఆయన ప్రశ్నించారు. "మేము 89 ఎకరాలు ఇస్తే, ఇప్పుడు 130 ఎకరాలు అదే ధరకు ఇచ్చారని, కడపకు చెందిన పాకనాటి అంజిరెడ్డి జనరల్ మేనేజర్‌గా పెట్టారని పేర్కొన్నారు. గతంలో మేం ఎన్నో నిబంధనల పెట్టగా.. ఇప్పుడు ఏ నిబంధనలు లేవు" అని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ నూతన సీఎస్‌గా గిరిధర్ అరమణే?

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా గిరిధర్ అరమణే పేరు తెరపైకి వచ్చింది. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన.. ప్రస్తుతం రక్షణశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ మేరకు గిరిధర్‌ను రిలీవ్ చేయాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసినట్లు సమాచారం. మరోవైపు తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌తో గిరిధర్ అరమణే ఇవాళ భేటీ అయ్యారు. కొత్త సీఎస్ నియామకంపై కసరత్తు జరుగుతున్న వేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ఏపీ కేడర్ సీనియారిటీ జాబితాలో గిరిధర్ అరమణే రెండో స్థానంలో ఉన్నారు. ఒకవేళ అరమణే సీఎస్‌గా బాధ్యతలు చేపడితే 2023 జూన్ 30 వరకు ఆ పదవిలో కొనసాగుతారు. కొత్త సీఎస్ నియామకంపై ఇవాళ ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ ఈనెల 30న పదవీవిరమణ చేయనున్నారు. డిసెంబరు 1 నుంచి నూతన ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టాల్సి ఉంటుంది. తొలుత కొత్త సీఎస్‌గా జవహర్‌రెడ్డిని నియమించనున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. నూతన సీఎస్‌గా ఎవరిని నియమించాలనే దానిపై ఇంకా చర్చలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

నోట్ల రద్దును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ

మీ దగ్గర పాత రూ.500, రూ.1000 నోట్లు ఉన్నాయా? వాటిని మార్చుకునే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారా? నోట్ల రద్దును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రస్తుతం విచారణ జరుపుతోంది. పాత కరెన్సీ నోట్లను మార్చుకోవాలనుకునే వ్యక్తులు చేసిన నిజమైన విజ్ఞప్తులను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. నోట్ల మార్పిడికి వారికి మరో అవకాశం ఇవ్వాలని తెలిపింది. అయితే ఆ అవకాశం దాదాపు లేనట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఈ అంశంపై తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

2016 నోట్ల రద్దు సమయంలో తమ పాత నోట్లను పలు కారణాల వల్ల మార్చుకోలేకపోయిన పౌరుల కేసుల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) పరిష్కారాన్ని కనుగొనవచ్చని కేంద్రాన్ని సుప్రీంకోర్టు శుక్రవారం ప్రశ్నించింది. నోట్ల రద్దు సమయంలో ఒక వ్యక్తి ఆరు నెలలు కోమాలో ఉన్నాడనుకుందాం. అతని దగ్గర ఉన్న పాత నోట్లు అతని కుటుంబ సభ్యులకు దొరకలేదు. బహుశా లాకర్‌లో ఉండి ఉండవచ్చు. అలాంటి వారికి మీరు తప్పక పరిష్కారం అందించాలని జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనంలోని ఐదుగురు న్యాయమూర్తులలో ఒకరైన జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. అలాగే పిటిషనర్లలో ఒక వ్యక్తి.. నోట్ల రద్దు సమయంలో తాను విదేశాల్లో ఉండడం వల్ల పాత నోట్లను మార్చుకోలేకపోయానని చెర్కొన్నారు.

భారత అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి మాట్లాడుతూ.. పాత నోట్లను మార్చుకునే వెలుసుబాటును మళ్లీ కల్పించడం దాదాపు అసాధ్యం అని అత్యున్నత న్యాయస్థానం ఎదుట స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆర్బీఐ ఎదుట ఉలాంటి పెండింగ్ కేసులు 700 వరకు ఉన్నాయని తెలిపారు. అలాగే నోట్ల రద్దును కూడా ఆటార్నీ జనరల్ సమర్థించుకున్నారు. నకిలీ నోట్లు, తీవ్రవాదాన్ని అరికట్టేందుకే కేంద్ర ప్రభుత్వం నోట్ల రద్దు చేసిందని, ప్రత్యేక పరిస్థితుల్లో నోట్ల రద్దు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉందని ఆయన చెర్కొన్నారు. కాగా, ఈ అంశంపై తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

కాణిపాక ఆలయంలో అభిషేకం టిక్కెట్ల పెంపు

కాణిపాకం: కాణిపాక వరసిద్ధి వినాయకస్వామికి నిర్వహించే ఆర్జిత సేవల్లో ముఖ్యమైన అభిషేకం టిక్కెట్ల సంఖ్య పెంచనున్నాయి. ఈ టిక్కెట్ల సంఖ్యను పెంచుతూ శుక్రవారం దేవదాయశాఖ నిర్ణయం తీసుకుంది. వరసిద్ధుడి ఆలయంలో మూడు బ్యాచ్‌లుగా స్వామికి ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహిస్తారు. ఆలయ పునర్నిర్మాణానికి ముందు అభిషేకానికి ఒక్కో బ్యాచుకు గాను 20 టిక్కెట్లను ఇచ్చేవారు. ఆలయ పునర్నిర్మాణం జరిగిన అనంతరం భక్తులకు 25 టిక్కెట్లను (అభిషేకం టిక్కెట్లు) కేటాయించారు. ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఇంజినీరింగ్ శాఖ అధికారులు కలిసి ఆలయంలోని క్యూలైన్లలో ప్రత్యేక మార్పులు తీసుకురావడంతో 40 టిక్కెట్లను ప్రత్యేకంగా విక్రయించడానికి స్థలం ఏర్పడింది. ఈ 40 టిక్కెట్లకు గాను 35 టిక్కెట్లను ఆఫ్‌లైన్ ద్వారా, 5 టిక్కెట్లను ఆన్‌లైన్ ద్వారా విక్రయించనున్నారు. ఒక్కో అభిషేకం టిక్కెట్టు ధర రూ.700కు విక్రయిస్తున్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

గ్రామ స్వరాజ్యాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నాం: జగన్

మండల ప్రజాపరిషత్ చైర్మన్లలో 67 శాతం నా ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజికవర్గాలకే కేటాయించినట్లు వివరించారు. ప్రభుత్వ కార్పొరేషన్లలో 137 చైర్మన్ పదవుల్లో నా ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మొత్తం 58 శాతం పదవులు ఇచ్చాం. బీసీలకు ప్రత్యేకంగా 56 కార్పొరేషన్లు, ఎస్సిలకు ప్రత్యేకంగా 3 కార్పొరేషన్లు, ఎస్టీలకు ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా.. శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్‌ను నియమించామని చెప్పుకొచ్చారు.

జిల్లా పరిషత్‌లో సర్వసభ్య సమావేశం

లేదని మంత్రి ముందు మొరపెట్టుకున్నారు. నాడు-నేడు పథకం కింద జరుగుతున్న పాఠశాలల అభివృద్ధి కూడా తెలియకుండా చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలను తనిఖీ చేసే అధికారం ప్రజాప్రతినిధులకు ఉందని, ఈవిషయం ముఖ్యమంత్రి దృష్టికి వెళితే, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. జిల్లా పరిషత్ సమావేశంలో ఈ సమస్య మళ్ళీ చర్చకు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే తాను ఏజెన్సీలోని పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని అమర్నాథ్ చెప్పారు. జడ్పిటిసి దొండా రాంబాబు మాట్లాడుతూ ఎస్ఆర్‌ఈజిఎస్ పనుల్లో అవినీతి ఎక్కువగా జరుగుతుందని, ఫీల్డ్ అసిస్టెంట్ల అవకతవకల వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల్లో దీనిపై చర్చలు తీసుకోవాలని కోరారు.

ఇదిలా ఉండగా ప్రజా ప్రతినిధులకు స్థానిక అధికారులు ఏమాత్రం విలువ ఇవ్వడం లేదని, జరిగిన గ్రంథాలయ వారోత్సవాలకు కూడా తమను ఆహ్వానించలేదని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కింద ఏజెన్సీ ప్రాంతాలకు ఇస్తున్న నిధులను పెంచాలని కోరారు. మంత్రి అమర్నాథ్ స్పందిస్తూ, ఇటీవల ముఖ్యమంత్రి ఏజెన్సీ ప్రాంతాల ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించినప్పుడు ఏజెన్సీ ప్రాంతాల్లో సచివాలయం పరిధి ఎక్కువగా ఉన్నందువలన సచివాలయానికి అభివృద్ధి పనుల కోసం ప్రస్తుతం 20 లక్షల రూపాయలు కేటాయిస్తున్నామని అదే ఏజెన్సీ ప్రాంత సచివాలయానికి 40 లక్షల రూపాయలు కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఈ నిధులు త్వరలోనే విడుదలవుతాయని ఆయన ఆయన చెప్పారు.

సమావేశ అనంతరం మంత్రి అమర్నాథ్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర వెలికరులతో మాట్లాడుతూ సమావేశంలో అనకాపల్లి, అల్లూరి జిల్లాలకు సంబంధించిన వివిధ సమస్యలపై చర్చించామని చెప్పారు. అనకాపల్లి జిల్లా పరిషత్ కు పూర్తిస్థాయిలో డిప్యూటీ సీఈవో ని నియమిస్తున్నామని, అలాగే వారానికి మూడు రోజులు సీఈఓ అనకాపల్లి లో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఏ ఎస్ ఆర్ జిల్లాలో త్వరలోనే జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలియజేశారు. ముఖ్యమంత్రితో ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో ఏజెన్సీలో కాఫీ తోటల పెంపకాన్ని మరింతగా ప్రోత్సహించాలని, అరకు కాఫీకి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఇక్కడి రైతులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని అమర్నాథ్ తెలియజేశారు. ఇలా ఉండగా మూడు రాజధాని కు మద్దతుగా గ్రామ, మండల స్థాయి సమావేశాల్లో తీర్మానాలు చేశామని జిల్లా పరిషత్ కూడా తీర్మానం చేసి పంపిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ విప్ మరియు చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, అనకాపల్లిజిల్లా కలెక్టర్ రవి సుభాష్ గారు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత

జరుగుతోందని ఆయన చెర్కొన్నారు. దేశంలోనే అత్యధికంగా ఇళ్ళు మంజూరు జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ఇ క్రాప్ విధానం, గ్రామ - వార్డు సచివాలయ వ్యవస్థను దేశంలో అమలు చేయాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. జిల్లాలో సమస్యలు ఉంటే వ్రాతపూర్వకంగా తెలియజేయాలని ఆయన సూచించారు. అరకు పార్లమెంటు సభ్యులు గొడ్డేటి మాధవి మాట్లాడుతూ స్థానిక రైతులకు అయిల్ పామ్ పట్ల పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన జీవనాధారం వ్యవసాయమన్నారు. వలసలు ఎక్కువగా వెళ్లే జిల్లాల్లో ఒకటని, ఇకైనా విషయంలో కొంత వెసులుబాటు కల్పించాలని సూచించారు. పంట మార్పిడి విధానంలో భాగంగా చెరకు సాగుకు ప్రభుత్వం కొంత ప్రోత్సాహకం అందించాలని కోరారు. తద్వారా వరి పంట నుండి ఇతర పంటలకు మారగలరని చెప్పారు. పాలకొండ శాసన సభ్యులు విశ్వసరాయి కళావతి మాట్లాడుతూ పాలకొండ ప్రాంతంలో ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మైదాన ప్రాంత గిరిజనులకు కూడా 90 శాతం రాయితీతో విత్తనాలు అందించాలని సూచించారు. భూమినిలో పత్తికి గిడ్డంగి సౌకర్యం కల్పించాలని ఆమె కోరారు. ఏనుగుల సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పార్వతీపురం శాసన సభ్యులు అలజంగి జోగారావు మాట్లాడుతూ ధాన్యం విక్రయంలో రైతులు ఏ మాత్రం అవైర్యపడవద్దని సూచించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వాకాడ నాగేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాకు కావలసిన వనరులు సమకూర్చాలని అన్నారు. జిల్లాలో శత శాతం ఇ క్రాప్ చేయడం జరిగిందని తెలిపారు. దళారీలను రైతులు ఆశ్రయించ వద్దని కోరారు. జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా వరి పండించే జిల్లాల్లో ముందు వరుసలో ఉందన్నారు. వ్యవసాయానికి మంచి భవిష్యత్తు ఉందని చెప్పారు. ఈ ఏడాది 3.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా ఉందని అందులో 66 శాతం సేకరించుటకు లక్ష్యంగా నిర్ణయించామని చెప్పారు. ధాన్యం కొనుగోలు శుక్రవారం ప్రారంభించామని, రాబోయే రెండు, మూడు నెలల్లో కొనుగోలుకు అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో ఏనుగుల వలన పంట నష్టం జరుగుతుందని, ముఖ్య మంత్రి దృష్టిలో పెట్టడం జరిగిందని ఆయన వివరించారు. ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు. డా. డి.రామమోహనరావు మాట్లాడుతూ వ్యవసాయాన్ని వదల కూడదని డా.ఎం.ఎస్.స్వామినాథన్ చెప్పారని తెలిపారు. వ్యవసాయ రంగం లేకపోతే నిరుద్యోగం పెరుగుతుందని చెప్పారు. వరి తగ్గించి, మెట్టు పంటలు పండించాలని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా ఆయిల్ పామ్ ఉత్తమమైన ప్రాంతమని అన్నారు. తోటపల్లి ప్రాంతం అనుకరించమని ఆయన చెప్పారు. వివిధ మండలాల నుండి పాల్గొన్న వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు, సభ్యులు, రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు మిల్లర్ల ప్రమేయం లేకుండా చేపట్టాలని, మిల్లర్లు సిండికేట్ గా మారి రైతులను మోసం చేస్తున్నారని వివరించారు. ఈ అన్యాయాన్ని అడ్డుకోవాలని సూచించారు. ఏనుగుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, రైతులకు చిన్న యంత్ర పరికరాలు అందించాలని, గిరిజనులకు అల్లం, పసుపు విత్తనాలు అందించాలని కోరారు. కొమరాడ మండలంలో జంఝావతి ప్రాజెక్టు నై లెవెల్ కెనాల్ కు నీటి సరఫరా చేయక పంటలు నష్టపోవడం జరుగుతుందని వివరించారు. ఉద్యానవన పంటలకు ప్రోత్సాహం అందించాలని కోరారు. నాలుగు నియోజక వర్గాలలో చెరకు రైతులకు ఆదుకోవలసిన అవసరం ఉందని సూచించారు. జిల్లా అధికారులు శాఖా పరంగా అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ సమావేశంలో డిసిఎంఎస్ అధ్యక్షులు డా.అవనాపు భావన, వ్యవసాయ మిషన్ సభ్యులు రామారావు, గొండు రఘురాం, శాశ్వత కార్యనిర్వాహణ సభ్యులు డా. చంద్ర శేఖర రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, ఏపిఎంఐపి పిడి ఎల్. శ్రీనివాస రావు, జిల్లా సహకార అధికారి సన్యాసి నాయుడు, జిల్లా మత్స్య అధికారి వేమూరి తిరుపతయ్య, శాస్త్రవేత్తలు డా.సీతారాం, డా. శ్రీనివాస రాజు, పొర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్యార్థులపై రిషి సునాక్ ఆంక్షలు..?

బ్రేవర్మన్.. భారతీయ విద్యార్థులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆ తర్వాత ఆమె పదవికి రాజీనామా చేసింది. అయితే సునాక్ అధికారంలోకి వచ్చాక, మళ్లీ బ్రేవర్మన్‌ను హోంమంత్రిని చేయడం గమనార్హం.

ఫిల్మ్ ఇండస్ట్రీలో మరో విషాదం

కనిపించినప్పటికీ.. మళ్లీ విషమించిందని డాక్టర్లు పేర్కొన్నారు. ఎసీయూలో చికిత్స పొందుతూ ఈ మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారని చెప్పారు. ఆయన భౌతిక కాయానికి ఆదివారం పుణేలో అంత్యక్రియలను నిర్వహించే అవకాశం ఉంది.

1971లో ఆయన బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. అంతకుముందు కొన్ని మరాఠీ సినిమాల్లో నటించారు. మరాఠీ నాటకరంగ నటుడిగా మంచి గుర్తింపు పొందారు. హమ్ దిల్ దే చుకే సనమ్, భూల్ భులయ్యా, దే ధనా ధన్, హిచ్కీ, మిషన్ మంగళ్, ఛాంపియన్స్, రంగ్ రసియా, టేక్ ఇట్ ఈజీ, అట్ తక్ ఛప్పన్ 2, బ్యాంగ్ బ్యాంగ్, మిషన్ 11 జుల్లై వంటి అనేక బాలీవుడ్, మరాఠీ సినిమాలు, నాటకాల్లో నటించారు. గోఖలే మృతి పట్ల మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ సహా బాలీవుడ్ ప్రముఖులు సంతాపం తెలిపారు.

సమున్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

కుటుంబాల నుంచి వచ్చినవే అధికంగా ఉంటాయన్నారు. విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకం అందిస్తూ, వారిని వెన్నుతట్టి ప్రోత్సహించడం ఆచార్యుల ప్రధాన కర్తవ్యమన్నారు.

సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో ఏయూ స్టాటిస్టిక్స్ విభాగం అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దడం అత్యుత్తమ ఉపాధి అవకాశాలను అందించే దిశగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. విభాగాధిపతి ఆచార్య బి.మునిస్వామి మాట్లాడుతూ పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను అనుగుణంగా విభాగంలో మౌళిక సదుపాయాల కల్పన చేసిన ఏయూ పీపీ ఆచార్య ప్రసాద రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేవీ డే కి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

సొహెల్, ఎస్డీసీలు రంగయ్య, అనిత, అర్ %ఆ% బీ, ఎస్. ఈ, జాన్ సుధాకర్, సమాచార శాఖ జె డి

వి.మణిరామ్, జీవీఎంసీ అదనపు కమిషనర్ వర్మ పలువురు అధికారులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ఆదివారం 27-11-2022

తెలుగు మాసాల్లో ముఖ్యమైనది

తెలుగు మాసాల్లో ఒక్కోదానికి ఒక్కో ప్రాముఖ్యత ఉంది. అలాగే మార్గశిర మాసం కూడా చాలా ప్రత్యేకమైనది. అయితే ఈ మాసాన్ని.. అన్ని మాసాల్లోనే అగ్రగణ్యమైనదిగా పురాణాలు చెప్తున్నాయి. మరి ఈ మాసామే ఎందుకు అంత విలక్షణమైనదో. మార్గశిర మాసాన్నే 'మార్గశీర్షం' అని కూడా వ్యవహరిస్తారు. శీర్షం అంటే అగ్రభాగం అని అర్థం. మాసాల్లోకెల్లా అగ్రగణ్యమ్కెనది కాబట్టి మార్గశిరానికి ఈ పేరు వచ్చింది. ఈ విషయాన్నే తేటతెల్లం చేసేలా మాసాలలో తానే మార్గశిరమని అర్జునునికి గీతాచార్యుడు విభూతి యోగంలో తేటతెల్లం చేశాడు. అర్జునునితో కృష్ణపరమాత్మ తాను 'వేదానాం సామవేదోస్మి దేవానాం వాసవః'అంటే 'ఇంద్రుడు' అని చెబుతూనే.. తాను 'మాసానాం మార్గశిర్షోహం' అని ప్రకటించాడు.

జ్యోతిష్యశాస్త్ర ప్రకారం.. సూర్యభగవానుడు.. దేవగురువు అయిన బృహస్పతికి సంబంధించినటువంటి ధనూరాశిలో సంచరించే పుణ్యకాలాన్నే మార్గశిరము అంటారు. హేమంత ఋతువులో వచ్చే మొదటి నెల. దీనినే జ్యోతిష్యాన్ని అనుసరించి సౌరమాన ప్రకారం ధనుర్మాసమని, చంద్రమానం ప్రకారం మార్గశిర మాసమని అంటారు. ఆధ్యాత్మికం గా ప్రసిద్ధమైన ఈ మాసం ప్రకృతి లో కూడా సౌందర్యాన్ని, శాంతిని సంతరిస్తుంది. మృగశిర నక్షత్రం లో కూడిన పూర్ణిమ వచ్చిన కారణం గా ఈ మాసానికి మార్గశీర్ష మాసమని పేరు. శ్రీ కృష్ణ పరమాత్ముడు మార్గశిర మాసం స్వయం గా ఆయనే అని తెలియజేశాడు. ఈ మాసం లో చేసే ఏ పూజైన, హోమమైన, అభిషేకమైనా ఎటువంటి దైవకార్యం చేసినా దానిని స్వయం గా తనే స్వీకరిస్తానని తెలియ చేసాడు.

చంద్రుడు మనః కారకుడు, ఆ చంద్రుడు అనుకూలం గా లేక పోతే, మంచి ఆలోచనలు కలగవు, మానసిక స్థితి సరైన మార్గం లో ఉండదు. అందుకని చంద్రుడు అనుకూలించే కాలం లో మన దైవపూజలని ప్రారంభిస్తే వాటి మీద శ్రద్ధ బాగా పెరిగి తద్వారా మనోధైర్యం వృద్ధి చెందుతుంది. జ్యోతిష్య శాస్త్ర ప్రకారం చంద్రుని కి ఉచ్ఛ స్థానం వృషభ రాశి, మృగశిర నక్షత్రం వృషభరాశి కి చెందినది కావున, చంద్రుని సంపూర్ణ అనుగ్రహం ఉండి దైవ కార్యాలని చేసే కొద్దీ చేయలనిపించే మంచి ఆలోచనలు కలుగుతాయి.

రుతూనాంకుసుమాంకం' అనే శ్లోకంలో మార్గశీర్షాన్ని నేనే, ఆరు రుతువులలో పుష్ప సౌరభం నేనే, సామవేదానికి చెందిన గానాలలో బృహత్సామాన్ని నేనే, ఛందస్సులో గాయత్రీ ఛందాన్ని నేనే, శోభ అధికంగా ఉండే వసంతకాలాన్ని నేనే అని భగవద్గీతలోని విభూతి యోగంలో ఆ క్రిష్ణభగవానుడే వివరించాడు. మొత్తానికి మార్గశిరం అంటే నేనేనని చెప్పుకున్న మాసమన్నమాట. ఉత్తమమైనవి అనగా పక్షులలో గరుత్మంతుడు, మృగాలలో సింహము, నెలలో మార్గశిర మాసం,వేదాలలో సామవేదం ఎంతో ఉత్తమమైనదని భగవద్గీతలో సాక్షాత్తూ ఆ శ్రీకృష్ణ పరమాత్ముడే తెలిపారు.

ఇది ప్రకృతి కాంతకు సీమంతం. తుషార బిందువుల హేమంతం. ఈకాలంలో పొలాలనుంచి ధాన్యం ఇళ్లకు చేరి ప్రజలు సంతోషంగా ఉంటారని ఉత్తమ మాసంగా పరిగణిస్తారు. మార్గశిరం ఆధ్యాత్మిక భావ వికాసానికి ప్రతీక. కార్తీకంలో పుణ్యనదీ స్నానాలతో తరించిన భక్తుల హృదయాలు మార్గశిర మాసంలో మరింత భగవచ్చింతనలో తన్మయమవుతాయి. నిర్మలమైన ఆకాశం మాదిరిగా మనస్సులు కూడా ఈ మాసంలో నిర్మలంగా ఉంటాయి.

ఏడాదిలో వచ్చే ఇరవైనాలుగు ఏకాదశి తిథుల్లో ప్రతిదీ పవిత్రమైనదైనా.. వీటన్నింటిల్లో వైకుంఠ ఏకాదశి మాత్రం ఉండదు. ఎందుకంటే అన్ని ఏకాదశుల్నీ చంద్రమానం ప్రకారం గణిస్తే... వాటికి భిన్నంగా వైకుంఠ ఏకాదశిని సౌరమానం ప్రకారం గణిస్తారు. సూర్యుడు ఉత్తరాయనానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే ముక్కోటి ఏకాదశి అంటారు. 'వైకుంఠ ఏకాదశి', 'ముక్కోటి ఏకాదశి', 'స్వర్గద్వార ఏకాదశి', 'మోక్ష ఏకాదశి' అంటూ పిలిచే ఈ ఏకాదశి రోజునే శ్రీమహావిష్ణువు కొలువై ఉన్న వైకుంఠంలోని వాకిళ్లు తెరుచుకుంటాయని అంటారు.

దక్షిణాయనంలో యోగనిద్రలోకి వెళ్లిన నారాయణుడు కార్తిక శుద్ధ ఏకాదశిరోజున మేల్కొంటాడు. అలా మేల్కొన్న స్వామిని దర్శించుకునేందుకు ముక్కోటి దేవతలూ మార్గశిర మాసంలో వచ్చే ఏకాదశి రోజున వైకుంఠానికి చేరుకుంటారు. అందుకే దీన్ని ముక్కోటి ఏకాదశి అని పిలుస్తారు. ఈ రోజున ఉత్తర ద్వారంలో శ్రీమన్నారాయణుడిని దర్శించుకుంటే స్వర్గలోకప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. అలాగే... మార్గశిర శుద్ధ ఏకాదశి భగవద్గీత లోకానికి అందిన రోజు కూడా. ఇంతటి పవిత్రమైన మార్గశిర మాసంలో చేసేటటువంటి ఏ పూజ అయినా, ఏ అభిషేకాలు అయినా, ఏ హోమ మైన తానే స్వీకరిస్తానని ఆ విష్ణుభగవానుడు తెలియజేశాడు.జ్యోతిష్య శాస్త్రం ప్రకారం చంద్రునికి ఉచ్ఛ స్థానం వృషభ రాశి మృగశిర నక్షత్రం కావటంవల్ల మనం ఎటువంటి కార్యక్రమాలు చేయాలని తలపెట్టిన ఆ చంద్రుని సంపూర్ణ అనుగ్రహం ఉండి ఆ కార్యాలను నిర్వహిస్తారు.

కార్తీక పౌర్ణమి నుండి మార్గశిర పౌర్ణమి వరకు యమధర్మ రాజు కోరలు తెరుచుకొని ఉంటాడు, ఈ రోజుల్ని యమదంష్ట్రులుగా చెబుతారు. మార్గశిర పౌర్ణమి తో అనేక రకమైన వ్యాదులు, అనారోగ్య సమస్యలు తొలగుతాయి, కనుక కృతజ్ఞత పూర్వకంగా ఈ దినం.. యమధర్మ రాజుని ఆరాదిస్తారు. ఈ పౌర్ణమిని కోరల పున్నమి, నరక పౌర్ణమి అని కూడా పిలుస్తారు. మార్గశిరం..ఆధ్యాత్మిక భావ వికాసానికి ప్రతీక. కార్తీకంలో పుణ్యనదీ స్నానాలతో తరించిన భక్తుల హృదయాలు.. మార్గశిర మాసంలో మరింత భగవచ్చింతనలో తన్మయమవుతాయి. నిర్మలమైన ఆకాశం మాదిరిగా మనస్సులు కూడా ఈ మాసంలో నిర్మలంగా ఉంటాయి.

రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న వైసీపీ

చోడవరం, (విశాఖ సమాచారమ్): భారత రాజ్యాంగ హక్కులు కాలరాస్తున్న వైసిపి ప్రభుత్వం, రాజ్యాంగానికి తూట్లు పరుస్తూ ప్రజా హక్కులను హరించకపోతున్న ప్రభుత్వం, చోడవరం టిడిపి మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు,, చోడవరం నవంబర్ 26,, భారత రాజ్యాంగం లో పౌరులకు అమలు చేసినటువంటి హక్కులు ప్రస్తుత వైసిపి పాలనలో అమలు కాలేదని రాష్ట్రంలో వైసిపి పాలనలో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగ హక్కులు కాలరాస్తూ వైసీపీ రాజారెడ్డి పాలన కొనసాగుతుందని చోడవరం మాజీ ఎమ్మెల్యే టిడిపి కె ఎస్ ఎన్ రాజు విమర్శించారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం పురస్కరించుకొని చోడవరం పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి కార్యకర్తలు నాయకులు సమక్షంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ వైసిపి పాలనలో అర్ధరాత్రి దాడులు కేసులు దౌర్జన్యంగా అరెస్టు చేసి అసభ్యంగా దౌర్జన్యంగ వైసీపీ పాలన లో అరాచకాలు సృష్టిస్తున్నాయి, భారత రాజ్యాంగం పౌరుల పరిరక్షణకు ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ తరపున పోరాడుతామని వైసిపి వ్యతిరేక పాలనపై త్వరలోనబుద్ధి చెబతామని ప్రజా సంక్షేమం నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని అదో గత పాలు చేశారని దుయ్యబట్టారు, వైసిపి పాలనలో అరాచకాల ప్రజలకు గమనిస్తున్నారని రోజులు దగ్గర పడ్డాయని వైసిపి పాలన పై ప్రజలు విసుగు చెందారని తెలుగుదేశం పార్టీరావాలనిప్రజలుకోరుతున్నారనిన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చోడవరం నియోజకవర్గం ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ మల్లి నాయుడు, మాజీ ఎంపీపీ, పెదబాబు, మాజీ జడ్పిటిసి కే మచ్చిరాజు, మండల పార్టీ అధ్యక్షులు బి గంగాధర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బి రవి కుమార్, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేసిన జగన్ : కొణతాల

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మన దేశం దేశాన్ని ఒక తాటిపై నడిపించే రాజ్యాంగం మనది రాజ్యాంగాన్ని ఆమోదించి 73 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలను తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు తెలిపారు. రాజ్యాంగానికి జగన్ రెడ్డి ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నట్లు ఇటీవల సి ఓటర్ సర్వే సంస్థ నిర్వహించిన సర్వేలో దేశంలోనే ఎమ్మెల్యేల పైన భారీ వ్యతిరేకత ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నని నిర్ధారించారని ఈ వ్యతిరేకత గురించి తెలిసినందువల్లనే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రజల్లోకి వెళ్లకుండా తన తాడేపల్లి భవనానికే పరిమితం అవుతున్నారని ఫ్యాక్షనిస్ట్ చర్యలకు అక్కడ నుంచి తెర లేపుతున్నారని నేర చరిత్రలు అధికారం ఎక్కితే ఏమవుతుందో జగన్ రెడ్డి రుజువు చేస్తున్నారని వెంకటరావు అన్నారు. ప్రజా స్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వం అరాచక శైలిలో పనిచేస్తుందని వైసీపీ ప్రజా ప్రతి నిధులు కార్యకర్తలు అన్ని చోట్ల సైర్య విహారం చేస్తూ ప్రజల్లో బీభత్సవ వాతావరణం సృష్టిస్తున్నారని విమర్శించాలన్న, ప్రశ్నించాలన్న, భయపడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని పోలీసులు అధికార పార్టీకి అనుగుణంగా పనిచేస్తున్నారని కొందరు పోలీస్ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని అధికార పార్టీలో ఉన్న నాయకులు వారి ఇష్టరాజ్యంగా దుండగుల్లా వ్యవహరిస్తున్నారని అక్రమ కేసులు బనాయించడం భూముల కబ్జా చేయడం మైన్,సాండ్, గ్రావెల్,వంటి ఖనిజాలను దోచుకుంటున్నారని బడుగు బలహీన వర్గాలు హరిజన గిరిజన సన్నకారు చిన్న కారు రైతుల భూములను కబ్జా చేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఈ అరాచకాన్ని సమర్థిస్తూ తనను తాను రాజ్యాంగ హోదాలో ఉన్నానని చెప్పుకుంటున్న ఈ ముఖ్యమంత్రి రాజ్యాంగేతర శక్తులను ప్రోత్సహించేలా మాట్లాడడం ఆయన ఫ్యాక్షనిస్టు మనస్వత్వాన్ని బయటకు చెప్పడం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమని వెంకటరావు ఘాటుగా విమర్శించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు, ఆర్టీసీ చార్జీలు, కరెంటు చార్జీలు, ఇంటి పన్నులు, చెత్త పన్నులు వేసి ప్రజలను చావ బాదుతున్నారని మద్యం అమ్మకాలను నిషేదిస్తామంటూనే అత్యధిక ధరలతో పనికిరాని బ్రాండ్లు అమ్మకాన్ని అనుమతించారని భారీ వసూళ్లు తాడేపల్లికి చేరుతున్నాయని వెంకటరావు మండిపడ్డారు. ఇప్పటికే 8 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఇక నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్య ప్రజలు జీవన ప్రమాణాలు పూర్తిగా దెబ్బతిన్నాయని పనులు లేక ఆకలితో అలమటిస్తున్నారని వైసిపి ప్రభుత్వం పట్ల జగన్ పట్ల భ్రమలు తొలగిపోతున్నాయని జగన్ ని ఎన్నుకొని ఇదేమి కర్మ అంటూ ప్రజలు గగ్గోలు పెడుతున్నారని వెంకటరావు అన్నారు.

అన్ని వర్గాలకు న్యాయం చేసిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): భారత రాజ్యాంగంలో ఒక దళితుల కోసమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా శనివారం ఆమె క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ అతి పెద్ద ప్రజాస్వామ్యం మనది దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగం మనది, భారత్ రాజ్యాంగం మనసా వాచా ఎల్లప్పుడూ పౌరులందరి ఆత్మగౌరవం సంక్షేమం కోసం నిలబడింది అని తెలిపారు దేశంలో రాజ్యాంగ ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంలో ప్రభుత్వాలన్నీ దశాబ్దాలుగా దోహదం చేస్తూ వచ్చాయి అలాగే దేశ పౌరులందరికీ నాణ్యమైన జీవితాన్ని కల్పించే కృషిని ప్రోత్సహిస్తున్న ఆధునిక సంక్షేమ రాజ్యాంగా మారడానికి మన ప్రయాణాన్ని భారత రాజ్యాంగం సులభతరం చేసింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల ఊంజల సేవ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెంశ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం లో శ్రీ గౌరీ పరమేశ్వరుల 174వ ఊంజల సేవ కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమము దేవాలయ అర్చకులుఅంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్య నారాయణ శాస్త్రి,శేషు, సాయి వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఊంజల సేవ ఆధ్యాత్మిక కార్యక్రమం మళ్ల అప్పలనాయుడు ఇందిర దంపతులు, కుటుంబంసభ్యులు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు కార్యదర్శి బుద్ధ రమణాజీ , కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ పాలకవర్గ సభ్యులు, వర్తకులు కర్రి,సన్యాసినాయుడు, ఎల్లపు రమణ, మల్ల బుజ్జి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఆలయ కమిటీ భక్తులకు ప్రసాద వితరణ చేసింది.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న నిరంకుశ పాలనను చూసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆత్మ క్షోబిస్తుందనీ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శనివారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు 73వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక భీముని గుమ్మం వద్ద రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలులో లేదని ఇక్కడ రాజారెడ్డి నిరంకుశ రాజ్యాంగమే నడుస్తుందని అన్నారు. బడుగు, బలహీన వర్గాలను అణచివేయడమే లక్ష్యంగా వైకాపా పాలన సాగుతుందని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన తెలుగుదేశం పార్టీతోనే తోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, ఎంపిటిసి తోటాడ విజయ్, జిల్లా కార్యదర్శి సంకర్ల పద్మలత,రాష్ట్ర సంస్కృతీ విభాగం నాయకులు పెనుమత్స సాయి రాజు, రాష్ట్ర మహిళా నాయకులు కొణతాల రత్న కుమారి టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు ధనాల విష్ణు చౌదరి, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులూ సురే సతీశ్, పచ్చికురా రాము, కాయల ప్రసన్న, భీసెట్టీ హేమా, యాండ్రా రామకృష్ణా,పాలిమేర ఆనంద్, పరవాడ సురేష్, పోతన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో అంకితమైన, కార్పొరేటర్ శ్రీనివాస్

పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79 వ వార్డు లంకెలపాలెం కూడలి లో బొగ్గు లారీల నుంచి జారిపడిన బొగ్గు ధూళి వలన ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ప్రజా సేవలో అంకితమై శనివారం జి వి ఎం సి ధూళి క్లీన్ చేసే వాహనంతో నేషనల్ హైవే రోడ్ మరియు లంకెలపాలెం జంక్షన్‌లో దగ్గరుండి క్లీన్ చేయించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మాడుగులలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

మాడుగుల, (విశాఖ సమాచారమ్): సీఎం జగన్ రాజ్యాంగం లో రచించిన ఆదేశిక సూత్రాలను, ప్రాథమిక సూత్రాలను గౌరవిస్తూ, రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి అంబేద్కర్ ఆలోచనా విధానంతో సీఎం వైయస్ జగన్ మంచి పరిపాలన అందిస్తున్నారని. రాజ్యాంగంలో అంబేద్కర్ ఏదైతే పేర్కొన్నారో అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నారని. ముఖ్యంగా సమాజంలో వెనకబడిన ఎస్సీ, ఎస్టీ,బిసి,మైనారిటీ వర్గాలను సమాజపరంగా, రాజకీయంగా, ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధిలోకి తీసుకురావాలనే ధ్యేయంతో అనేక సంక్షేమ పధకాలను అమలు చేస్తున్నారని, అంబేద్కర్ రాజ్యాంగంలో సూచించిన అంశాలను తూచతప్పకుండా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ దక్కిందని నాయకులు అన్నారు. కోటపాడు (మం), చౌడువాడ, దేవరాపల్లి జంక్షన్, చీడికాడ నాలుగు మండలాల ప్రధాన కూడళ్లలో అంబేత్కర్ విగ్రహానికి పూలమాలవేసి మండలాల ప్రజా ప్రతినిధులు రాజ్యంగ ఆమోద దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు.

రాజ్యాంగ పీఠికప్రవేశికను పఠించిన అనకాపల్లి జిల్లా పోలీసులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆధ్వర్యంలోఅదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్ భారత రాజ్యాంగ ప్రవేశికపీఠికను చదువుతూ పోలీసు అధికారులు సిబ్బంది, పోలీసు కార్యాలయ సిబ్బందితో చదివిస్తూ ప్రతిజ్ఞ చేయించారు.

1949 నవంబర్ 26వ తేదీన అప్పటి రాజ్యాంగ సభలో పెద్దలు పఠించిన భారత రాజ్యాంగ ప్రవేశికను జిల్లా పోలీసులు పఠించారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో సంబంధిత పోలీసు అధికారులు తమ సిబ్బందితో కలసి రాజ్యాంగ ప్రవేశికను పఠించారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు నరసింహారావు, అప్పలనాయుడు మరియు లక్ష్మణమూర్తి, కార్యాలయ ఏ.ఓ బి.శారద ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో మొక్కలు నాటిన డి.ఎస్.పి కె.ప్రవీణ్ కుమార్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో శుక్రవారం ఉదయం డిఎస్పి కే ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆర్టీసీ డిఎం ధీరజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఎల్ఏ ఎస్ డిగ్రీ కాలేజ్, శ్రీ ప్రగతి జూనియర్ కాలేజ్ యాజమాన్యం సౌజన్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంప్లెక్స్ ఆవరణ పరిశుభ్రత పచ్చదనంతో ఉండాలని చేపట్టే ఈ కార్యక్రమం చాలా మంచిదని ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చెయ్యాలని డి.ఎస్.పి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం మీసాల సుబ్బన్న, నర్సీపట్నం టౌన్ ఎస్ఐ గోవిందరావు సిబ్బంది పాల్గొన్నారు.

మహోన్నత ఆశయంతో రాజ్యాంగానికి రూపకల్పన చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): భారతదేశం శనివారం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబడిందంటే దానికి కారణం భారత రాజ్యాంగమే. ఆ రాజ్యాంగాన్ని రచించింది మన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ . భారత దేశ ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో మనగలగ టానికి రాజ్యాంగంలో పేర్కొన్న అంశాలే ప్రధాన కారణంగా ఉందన్న విశయం అందరికీ తెలిసినదే. ఈరోజు 73వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్క రించుకుని పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రధాన రహదారి పై గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన రాజ్యాంగ నిర్మాణానికి పడిన శ్రమను జ్ఞాపకం చేసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మీడియా (ప్రింట్ %౦% ఎలక్ట్రానిక్) ముఖంగా మాట్లాడుతూ భారతదేశం మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ సారథ్యం (డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటైంది అని, రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ ఖిన్నత్వ సమ్మేళితమైన మన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఎంతగానో శ్రమించారు అన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించింది అని జనవరి 26, 1950 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చింది అని తెలిపారు. నవంబర్ 26న రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు కనుకనే ఏటా ఈ రోజును రాజ్యాంగ ఆమోద దినోత్సవంగా నిర్వహిస్తున్నాం అన్నారు. మనం అంతా గర్వించదగిన రాజ్యాంగాన్ని రూపొందించడానికి అవిశ్రాంతంగా శ్రమించిన గొప్ప మేధావులకు ఘనమైన నివాళి అందించేందుకే ఈ ప్రత్యేక దినం వేడుకలా జరుపుకోవడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు.రాజ్యాంగ మంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనాల రూపకల్పనే కాదు కోట్లాది పేదవర్గాల ప్రజల ఆశయాలు కూడా అందులో ప్రతిఫలించాలనేదే అంబేద్కర్ ప్రధానాశయంగా ఉంది అని ఎమ్మెల్యే పేర్కొంటూ ఆయన చేసిన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన భారత రాజ్యాంగం రూపుదిద్దుకుంది అని, అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ ప్రపంచ మేధావులందరి ప్రశంసలు, మన్ననలు పొందింది అని తెలిపారు. మంత్రి వర్గంలో సైతం బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీలకు అత్యధికంగా స్థానం కల్పించారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సైతం వారికే అత్యధిక స్థానాలు కేటాయించడంతో పాటు ఓసి అభ్యర్థులు ఉంచాలిన స్థానాలలో సైతం బడుగు, బలహీన వర్గాలవారిని, మహిళలను ఎంపిక చేసిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుంది స్పష్టం చేశారు. అంబేద్కర్ గారు రాజ్యాంగంలో నూచించిన అంశాలను తూచతప్పకుండా అమలు చేస్తున్న ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌దే అని చెప్పడంలో అతిశయోక్తి లేదు అని తెలిపారు.అయితే ఇంతటి పవిత్రమైన రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు లాంటి వ్యక్తులు వ్యవస్థలను మేనేజ్ చేస్తూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని, 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిని, 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని నిరంతరం చెప్పుకునే చంద్రబాబు తన రాజకీయాలకోసం రాజ్యాంగానికి వక్ర భాష్యాలు చెబుతుంటారు అని ఆయన తీరును ఎద్దేవా చేస్తూ ప్రజా స్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియాను పచ్చమీడియాగా మార్చి సంక్షేమ పథకాలపై విషం చిమ్ముతూ దుష్ప్రచారం సాగించడం చంద్రబాబుకు నిత్యకృత్యంగా మారింది అని మండిపడ్డారు. న్యాయ వ్యవస్థను సైతం తన స్వార్థానికి వాడుకుంటూ రాజ్యాంగం కల్పించిన హక్కులను దుర్వినియోగం చేస్తున్న ఘనత చంద్రబాబుదే అని చెప్పవచ్చు అన్నారు.ఆయన దత్తపుత్రుడైన పవన్ కల్యాణ్ సైతం రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను తన స్వార్థానికి వినియోగించు కుంటున్నాడని, ఇప్పటం గ్రామ సమస్యను రాష్ట్ర సమస్యగా చిత్రీకరించడం ద్వారా స్పష్టమైంది అన్నారు. ఇది తాజా హైకోర్టు తీర్పు ద్వారా ప్రజలకు తెలిసిపోయింది కూడా అని, ప్రభుత్వం ప్రజలందరి సౌకర్యార్థం రోడ్ల విస్తరణ చేపట్టి ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు తొలగించాలని నిర్ణయించి ఆ మేరకు ప్రజలకు నోటీసులు ఇచ్చి ముందుగా తెలియపరచి ఆ తర్వాత అధికారులు వాటిని తొలగించారు అని, కాని ఆ విషయాన్ని హైకోర్టుకు చెప్పకుండా దాచి స్టే తెచ్చుకున్నారన్నారు. అయితే తర్వాత చోటు చేసుకున్న పరిణామాల్లో హైకోర్టు నిజం తెలుసుకుని కోర్టును తప్పుదోవ పట్టించిన వారిపై 14 లక్షల జరిమానా సహితం విధించింది అన్న విశయం గుర్తుచేశారు. ఈ ఘటన ద్వారా పవన్ కల్యాణ్ రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ కల్పించిన న్యాయహక్కులను కాలరాచేవిధంగా సమాజాన్ని తప్పుదోవ పట్టించిన విషయం రాష్ట్ర ప్రజలకు అవగతమవుతుంది అని తెలిపారు. నిరంతరం పుస్తకాల చదవడం ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నాని పవన్ కల్యాణ్ చెబుతుంటారు అని కానీ ఆయన ఒక్కసారి రాజ్యాంగాన్ని చదివి అంబేద్కర్ ఆలోచన విధానాన్ని తెలుసుకుంటే బాగుంటుందనేది మేధావులు, రాజ్యాంగాన్ని అవపోసన పట్టినవారు సలహా ఇస్తున్నారు అన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచేవిధంగా వ్యవహరిస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ వంటి వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ స్టార్ లీడర్ మంత్రి రవికుమార్, మూడు మండలాల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, బొంగు చిట్టి రాజు, పలవలస మురళీ కృష్ణ, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, స్టేట్ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తి ని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి

విజయనగరం: రాజ్యాంగం లో పీఠిక లో పొందుపరిచిన అంశాలను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి అన్నారు. మన దేశాన్ని గణతంత్ర ప్రజాస్వామ్యంగా తీర్చి దిద్దుకున్న రోజుగా జాతీయ రాజ్యాంగ దినోత్సవం ను జరుపుకుంటున్నామని తెలిపారు. భారత గణతంత్ర దినోత్సం సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియం లో శనివారం రాజ్యాంగ ప్రస్తావన ప్రతిజ్ఞ ను కలెక్టర్ చదవగా అధికారులంత ఆమెతో పాటు చదివి ప్రతిజ్ఞ చేసారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదం పొందిన ప్రతి నవంబర్ 26 న రాజ్యంగా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోందన్నారు. రాజ్యాంగ ప్రస్తావన చదవడం ద్వారా మన రాజ్యాంగ గొప్పతనాన్ని మనం అర్థం చేసుకోవచ్చునని అన్నారు.

ఈ కార్యక్రమం లో సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, డిప్యూటీ కలెక్టర్లు నూర్జానారాయణ, వెంకటేశ్వర రావు, సర్వే ఎ.డి త్రివిక్రమ రావు, జిల్లా అధికారులు,పలు శాఖలకు చెందిన సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

తన కుమారుని జ్ఞాపకార్థం స్టీల్ ప్లేట్ లు వితరణ

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): న్యాయస్థానం విశ్రాంత ఉద్యోగి మరియు సామాజిక కార్యకర్త అయిన ఆరం కుమారుడు అరవింద్ జన్మదిన సందర్భంగా నేడు కొత్త బెలగాం దత్తు పేటలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 75 స్టీల్ పళ్లెములను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ తన కుమారుడు కీర్తి శేషుడు అయినప్పటికీ తన కుమారుడి జ్ఞాపకార్థం నేడు తన కుమారుడి జన్మదిన పురస్కరించుకొని ఈ కార్యక్రమమును చేపట్టడం జరిగిందని తెలియజేసిరి. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి చెబుతూ తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించడం ద్వారానే ఉన్నతమైన విలువలను పెంపొందించడి ద్వారా ఉన్నతమైన లక్ష్యాలను విద్యార్థులు చేరుకోవడం ద్వారా సమాజంలో ఉత్తమ పౌరులుగా ఏర్పడి మంచి సమాజ నిర్మాణానికి ముఖ్యులుగా నిలుస్తారని తెలియజేసిరి. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సుందర్ రావు గారు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న వైకాపా నేత రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక లక్ష్మీదేవి పేటలో శ్రీ గౌరీ పరమేశ్వరుల అమ్మవారి అనుపు మహోత్సవ సందర్భంగా అనకాపల్లి పార్లమెంటు పార్టీ పరిశీలకులు డాడి రత్నాకర్ స్వామివారిని దర్శించుకునారు. రత్నాకర్ ను ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు .కమిటీ సభ్యులు పెంటకోట శ్రీను , దొడ్డి రాము, కాంట్రేగుల ముకుంద, కొణతాల వాసు, దేశెట్టి నారాయణరావు, బూడిద నాగేశ్వరరావు, ఈశ్వరపు రమేష్, టెబుల్ టీపీ రమేష్, రేఖక ఇంద్ర, మళ్ళ మనోహర్, పీపీ సత్యనారాయణ, కోటిపల్లి శ్రీను, నందవరపు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వివేకా కేసులో కీలక పరిణామం-తెరపైకి టీడీపీ ఎమ్మెల్సీ ?



పులివెందుల : ఏపీలో మూడేళ్ల క్రితం తీవ్ర సంచలనం రేపిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఇవాళ మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే వైసీపీ సర్కార్ ఒత్తిడి నేపథ్యంలో సీబీఐ దర్యాప్తు ఆలస్యమవుతుందని భావిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం కేసును మరో మలుపు తొప్పులా కనిపిస్తోంది. సీబీఐ ఈ కేసులో నిందితుడిగా చేర్చిన వ్యక్తి భార్య పులివెందుల కోర్టులో ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్న అంశాలే ఇందుకు కారణం.

వివేకా హత్య కేసులో మరో ట్విస్ట్ 2019లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐకి అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు వరకూ ఈ వ్యవహారం వెళ్లింది. ఈ దశలో కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఇవాళ వైఎస్సార్ జిల్లా పులివెందుల కోర్టులో చోటు చేసుకున్న ఈ పరిణామం దీనికి కారణంగా నిలిచింది. దీంతో ఈ కేసు మరో మలుపు తిరిగే అవకాశాలు లేకపోలేదు.

ఏ5 దేవిరెడ్డి భార్య వాంగ్మూలం వైఎస్ వివేకా హత్య కేసులో ఏ5 నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి పాత్ర చాలా కీలకంగా మారింది. ఆయన ప్రోద్బలంతోనే ఈ హత్య చోటు చేసుకుందని సీబీఐ నమ్ముతోంది. ఆయన వెనుక ఎవరున్నారనే విషయం కాస్త పక్కనబెడితే వివేకా హత్య ఘటన ఆద్యంతం శివశంకర్ రెడ్డి పేరే వినిపించింది. దీంతో ఆయన్ను సీబీఐ అరెస్టు చేసి జైలుకు పంపింది. ఆయన బెయిల్ కూ కోర్టులు నిరాకరించిన పరిస్థితి. ఈ నేపథ్యంలో దేవిరెడ్డి భార్య తులసమ్మ ఈ కేసులో తన భర్త పాత్ర లేదని, మరికొందరిని విచారిస్తే ఈ విషయం బయటపడుతుందంటూ ఫిబ్రవరిలో పులివెందుల కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

ఆ అరుగురిని సీబీఐ విచారిస్తే ? వైఎస్ వివేకా హత్య కేసులో ఏ5 నిందితుడు దేవిరెడ్డి భార్య తులసమ్మ ఫిబ్రవరిలో పులివెందుల కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఇవాళ వాంగ్మూలం ఇచ్చారు. పులివెందుల కోర్టు మెజిస్ట్రేట్ ముందు ఈ వాంగ్మూలం నమోదు చేశారు. ఇందులో ఆమె వివేకా కేసులో మరో ఆరుగురిని సీబీఐ విచారించాలని కోరారు. ఇందులో వివేకా అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆయన బామమరిది శివ ప్రకాష్‌రెడ్డి, కొమ్మ పరమేశ్వర్ రెడ్డి, టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, రాజేశ్వర్ రెడ్డి, సిరుగట్టు ప్రసాద్ లను విచారించాలిందిగా కోరారు. ఈ మేరకు సీబీఐకి ఆదేశాలివ్వాలంటూ ఆమె పులివెందుల కోర్టును కోరారు. దీనిపై కోర్టు తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

కోర్టు హాలులో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరు దేశ సమగ్రత, అభివృద్ధి కొరకు పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్ల కోరారు.

సవరం 26వ తేదీ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించి శనివారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.కృతిక శుక్లా ముఖ్యఅతిథిగా హాజరై రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఆప్షనిరులతో కలిసి భారత రాజ్యాంగంలో పొందుపరిచిన పీఠికను చదివి అందరితో మననం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా. బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడి, ప్రపంచ దేశాల రాజ్యాంగాలన్నిటినీ అధ్యయనం చేసి మన దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారాన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, పౌరులుగా మనకు నిర్దేశించిన బాధ్యతలను ప్రతి ఒక్కరు నిబద్ధతో పాటించడమే మనం ఆ మహనీయునికి అర్పించే నిజమైన నివాళని కలెక్టర్ తెలిపారు. రాజ్యాంగంలోని సమత, సౌభ్రాతృత్వ భావనలు ప్రతి ఒక్కరి జీవన ఆదర్శాలు కావాలని ఆమె కోరారు.

కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పానుగుమట్ల విష్ణుమూర్తి రచించిన - మనం-మన రాజ్యాంగం - పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధరరెడ్డి,విశాఖపట్టం దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. గంటా సత్యనారాయణ, కాకినాడ జిల్లా ఎస్పీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు డా.మోకా పవన్ కుమార్, రిటైర్డ్ ఆర్ఎంపీ ప్రిన్సిపల్ డా. కె.బాబ్జి, గుదాల కృష్ణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఏ.పి.టిడ్కో చైర్మన్.జమ్మన ప్రసన్న కుమార్ అన్నారు.అధికారిక పర్యటనలో భాగముగా ఐ.ఆర్.పి.డబల్యూ సంస్థ అధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవం మరియు కెరీర్ అభివృద్ధి సభలో ముఖ్య అతిథిగా డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ దేశం కోసం చేసినటువంటి సేవలను ఒక మారు గుర్తు చేసుకుంటూ సమాజములో ప్రతీ మానవుడు స్వేచ్ఛగా జీవించడానికి కావలసిన 9 ప్రాథమిక హక్కులను రూపొందించి వాటి సాధనకు అవిరామ కృషి చేసిన మహామనిషి భారతరత్న మన డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు.ఐ ఆర్ పి డబ్ల్యూ సంస్థ సంస్థ అధ్వర్యంలో యువత విజయం సాధించడం ఎలా అనే అంశముపై ఏర్పాటు చేసిన సమావేశమునకు ముఖ్య అతిథిగా రవి కిరణ్ యాదర్ (ఐ.ఆర్.ఎస్) వారితో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధి గా విచ్చేసినటు వంటి ఫ్రైమ్ కి సమావేశ నిర్వాహకులు ఘనముగా సత్కరించారు.అనంతరం ఫ్రైమ్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి యువత ఏ విషయము లో నైనా సరే అటు చదువులో గాని, ఉద్యోగములో, జీవితంలో గాని విజయం సాధించాలి అంటే నిరంతరం కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పడం జరిగింది, కష్టపడి పనిచేస్తే అనుకున్నది ఏమైనా సాధించవచ్చు అని కనుక యువత ప్రణాళికాబద్ధంగా కష్టపడి పనిచేస్తే విజయం మీ సొంతమవుతుంది అని విద్యార్థులకు తెలియజేసారు.ప్రతీ ఒక్కరూ వారు కోరుకున్న రంగాలలో స్థిరపడాలని ఆశిస్తారు కానీ కొంత మంది మాత్రమే కోరుకున్నటువంటి గమ్యానికి చేరువఅవుతారు నిబద్ధతతో,పూర్తి ఆత్మవిశ్వాసంతో పనిచేసేటప్పుడు ఇది ఎవ్వరికైనా సాధ్యమే అని తెలియజేసారు.నేటి ప్రపంచములో ఆత్యున్నత రంగాలలో స్థిరపడి దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నవారు అందరూ కూడా ఒక ప్రణాళిక ప్రకారం నిరంతరంగా శ్రమించి వారు అనుకున్న లక్ష్యాలను సాధించడంవలన మాత్రమే వారి కంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో రవికిరణ్ యాదర్ (ఐ.ఆర్.యస్) , నరస ప్రకాష్ రావు మండల నాయకులూ సిబ్బంది , ఐ.ఆర్.పి. డబల్యూ సంస్థ ప్రతినిధి.ప్రకాష్ పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రాజ్యాంగ వినోత్సవం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): కళాశాలలో సభాధ్యక్షులుగా వ్యవహరించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలాలంకరణ చేసి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణలో అందరికీ సమాన హక్కులు కల్పించబడ్డాయి అని, ఎవరికి కల్పించబడిన హక్కులను వారు వినియోగించుకొని ఉన్న ఉన్నత స్థాయిలకు ఎదగాలని, కుల మత ప్రాంతీయ విభేదాలు లేకుండా ప్రజలందరూ కలిసికట్టుగా జీవించాలని పిలుపునిచ్చారు.

ఈ సభలో రాజ్యాంగ పీఠికను కళాశాల తెలుగు లెక్చరర్ కె శాంతి విద్యార్థుల చేత చెప్పించారు.

రాజ్యాంగ నిర్మాణము, రాజ్యాంగ రచనలో కృషిచేసిన వ్యక్తుల గురించి వారు అనుభవించిన శ్రమ గురించి ముఖ్యంగా డాక్టర్ బి. ఆర్కు. అంబేద్కర్ యొక్క కృషి గురించి కళాశాల హిస్టరీ లెక్చరర్ శ్రీ ఎస్ భాస్కరరావు విద్యార్థులకు వివరించారు.

రాజ్యాంగంలోని వివిధ షెడ్యూలు ఏ ఏ అంశాలను వివరిస్తున్నాయో అన్న విషయాన్ని కళాశాల పౌరశాస్త్ర అధ్యాపకులు డి లక్ష్మణరావు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు ఎన్. నవ్వానినాయుడు ప్రపంచంలో దేశాలన్నింటిలో అతి గొప్ప అతిపెద్ద లిఖిత రాజ్యాంగమైన మన భారత రాజ్యాంగ స్ఫూర్తితో విద్యార్థులు ఏ విధమైన లక్షణాలను అలవర్చుకోవాలి, వారికి ఏ విధమైన హక్కులు ఇవ్వబడ్డాయి, ఆ హక్కులను వినియోగించుకొని విద్యార్థులు యేవిధంగా ఉన్నత స్థాయిలకు ఎదగాలి అన్న విషయాలను విద్యార్థులకు వివరించారు, ఈ సభలో కళాశాల ఎస్ ఎస్ ఎస్ ఏ ఓ లు లు ఎన్.భాస్కరరావు, ఏ ఏ సత్యానంద్, డి.తవిటినాయుడు విద్యార్థులు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆరోపించారు .కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. బిజెపి అధ్వర్యంలో చేపట్టిన ప్రజాగోష- బిజెపి భరోసా అనే కార్యక్రమం నగర్ కర్నూల్ జల్లా బిజనేపల్లి మండలం ఖానాపూర్ లో ప్రారంభమై అన్ని గ్రామాలలో మోటార్ సైకిల్ యాత్ర ప్రారంభించారు. యాత్ర ఖానాపూర్ నుండి పాలెం వెంకటాపూర్ లింగసానిపల్లి గుర్ల నర్వ మీదుగా సాగింది ఈ సందర్భంగా ఖానాపూర్ లో ఎమ్మెల్యే రఘునందన్ మీడియాతో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలని తప్పుకు హామీలతో మోసం చేసిందని విమర్శించారు. నగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి దందాలు చేసుకునే నాయకుడు కాబట్టి నగర్ కర్నూల్ లో కూడా భూమి అమ్మితే ఎంత,ఇసుక,మట్టి అమ్మితే ఎంత అనే ధోరణిలోనే వ్యవహరిస్తుంటారని ఆరోపించారు.ఎలక్షన్ టైంలో చెప్పినటు వంటి నిరుద్యోగ భృతి, ఇంటికి ఒక ఉద్యోగం, మూడెకరాల భూమి ఇలాంటి హామీలు చెప్పి తెలంగాణ ప్రజలని మోసం చేశారని విమర్శించారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం పల్ల మోసపోయిన ప్రజల కోసమే ప్రజాగోసా బీజేపీ భరోసా అనే కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు.ఎప్పుడు ఎలక్షన్ వచ్చిన 119 స్థానాల్లో సొంతంగా నిలబడి గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామనే విశ్వాసంతో ఉన్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ప్రధాన రహదారి బాగుచేయండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రధాన రహదారి రోడ్డు, బాగు చేయాలని భవనములు శాఖా కార్యాలయంలో పట్టణ సిపిఎం కార్యదర్శి గొర్లి వెంకటరమణ, పాకల సన్యాసిరావులు కలసి ఆర్ & బి ఇఇ జేమ్స్ గారికి ప్రధాన రహదారి బాగుచేయండని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భముగా నాయకులు మాట్లాడుతు పార్వతీపురం పట్టణ ప్రధాన రహదారి అయినా బెలగాం చివర నుండి, రాయగడ రోడ్డు చివర వరకు.మరియు పాత బస్టాండ్ దగ్గర నుండి, కొత్తవలస చివరి వరకు. పై వంతెన పై రోడ్డన్నీ గుంతలు గుమ్ములతో పాడైపోయినవని, వాహనదారులు పాదచారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అనేక సందర్భాల్లో ప్రమాదములు కూడా జరిగినవని తాత్కాలికంగా ఉపశమనం కోసం పాత బస్టాండ్ ప్రాంతంలో క్రనర్ గుండ వేసినప్పటికీ కొండనాలుకకు మందు వేస్తే! ఉన్న నాలుక ఊడిన చందంగా అక్కడ పరిస్థితి ఉందని అన్నారు. వాహనములు రాకపోకలకి గాకికి దుమి ఎగిరి నివాస ప్రాంతాల వారు ఉండలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ఈ సమస్య పరిష్కరించాలని కోరడం జరిగినది.స్పందించిన రోడ్డు భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జేమ్స్ గారు పది రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

జ్యోతిష్కుడు చెప్పినట్టు నాగాలయానికి వెళ్లిన రైతు

చెన్నై: జ్యోతిష్కుడి సలహాను గుడ్డిగా పాటించిన ఓ రైతు పాముకాటుకు గురయ్యాడు. దురదృష్టవశాత్తూ తన నాలుకను కూడా కోల్పోయాడు. తమిళనాడులోని ఎరోడ్‌లో వెలుగుచూసిన ఈ షాకింగ్ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

54 ఏళ్ల రాజా అనే వ్యక్తి కొవిలెట్టిపలయం గ్రామానికి చెందిన రైతు. వ్యవసాయం చేస్తూ అదే గ్రామంలో నివాసముంటున్నాడు. ఇతనికో వింత కోరిక ఉంది. అదేంటంటే.. పాముకాటు అనుభవాన్ని ప్రత్యక్షంగా తెలుసుకోవాలనుకోవడం. ఎంత కోరుకుంటున్నా జరగకపోవడంతో ఓ జ్యోతిష్కుడిని సంప్రదించాలని అతడు నిర్ణయించుకున్నాడు. అనుకున్నదే తడువుగా వెళ్లి కలిశాడు కూడా. దీంతో జ్యోతిష్కుడు ఒక సలహా ఇచ్చాడు. పాముకాటుకు గురవ్వాలనే కోరిక తీరాలంటే నాగాలయానికి వెళ్లి కొన్ని పూజలు చేయాలని సూచించాడు. జ్యోతిష్కుడు చెప్పినట్టుగానే రాజా నాగాలయానికి వెళ్లాడు. పూజలు కూడా పూర్తిచేశాడు. అయితే పూజ ముగింపులో పాము ముందు తన నాలుకను మూడుసార్లు బయటపెట్టాడు. దీంతో విషపూరితమైన రస్సెల్స్ వైపర్ రెప్పపాటులో అతడి నాలుకపై కాటువేసింది. రాజా కోరికైతే తీరింది కానీ అతడు ప్రాణానికి హాని కలిగింది. స్పృహతప్పి పడిపోయిన అతడిని పూజారి గమనించి స్పందించారు. వెంటనే రాజా నాలుకను కత్తిరించారు. హుటాహుటిన దగ్గరలో ఉన్న ఎరోడ్ మణియన్ మెడికల్ సెంటర్‌కు తరలించాడు. దీంతో అదృష్టంకొద్దీ రాజా ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం అతడికి చికిత్స అందుతోంది. వైద్యం అందిస్తున్నట్లు హాస్పిటల్ ఎండీ సెంథిల్ కుమారన్ చెప్పారు. పాముకాటుకు గురవ్వడంతో యాంటీడాట్ కూడా ఇచ్చినట్టు చెప్పారు.

అర్హత ఉన్న ప్రతీఒక్కరికి ఓటుహక్కు

విజయనగరం: అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ ఓటుహక్కు కల్పించడానికి కృషి చేస్తున్నామని, చీఫ్ ఎలక్ట్రోలర్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా చెప్పారు. ఆయన జిల్లాలో పర్యటించారు. జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ-2023 ప్రక్రియపై సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

కొత్త ఓటర్లపై దృష్టి పెట్టామని చెప్పారు. వయసు 17 నుంచి 19 ఏళ్ల ఉన్నవారి వివరాలు సేకరించి, వారందరికీ ఓటుహక్కు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా విద్యాసంస్థల్లో పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి, విద్యార్థులను చైతన్యం చేస్తున్నామని చెప్పారు. స్థిర నివాసం లేని, ఇళ్ల లేనివారికి కూడా ఓటు హక్కు కల్పించనున్నట్లు తెలిపారు. రైల్వేస్టేషన్లు, బస్ స్టాండ్లు, దేవాలయాలు తదితర ప్రదేశాల్లో నివాసం ఉండే గూడులేని వారికి కూడా ఓటుహక్కు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. వారు రాత్రి సమయంలో నిత్యం ఎక్కడ నిద్రపోతారో గుర్తించి, ఆ అడ్రసునే ప్రాతిపదికగా తీసుకొని ఓటుహక్కు కల్పిస్తామని చెప్పారు. అలాగే సవర, గదబ తదితర ఆదివాసీల్లో 18 ఏళ్లు పైబడిన ప్రతీఒక్కరికీ శతశాతం ఓటుహక్కు కల్పించడానికి తమ లక్ష్యమున్నారు. ఇలాంటి గిరిజన తెగల జనాభా పార్వతీపురం మన్యం జిల్లాలో సుమారు 10 శాతం వరకు ఉంటుందని, విజయనగరం జిల్లాలో 9వేల మంది వరకు ఉన్నారని తెలిపారు. వీరికి ఓటుహక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సిఇఒ చెప్పారు.

ఖచ్చితమైన ఓటర్ల జాబితాను తయారు చేయండి

ఖచ్చితమైన ఓటర్ల జాబితాను తయారు చేయాలని, ఎన్నికల రిటర్నింగ్ అధికారులను, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులను, సిఇఒ ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. అధికారులతో జరిగిన సమావేశంలో, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై నియోజకవర్గాల వారీగా ఆయన సమీక్షించారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని, అదే సమయంలో అనర్హులను తొలగించాలని సూచించారు. ముఖ్యంగా చనిపోయిన వారి పేర్లు ఎక్కువగా ఓటర్ల జాబితాల్లో ఉన్నాయని, వారి పేర్లు తొలగించమని కుటుంబ సభ్యులు దరఖాస్తు చేయకపోవడమే దీనికి కారణమని పేర్కొన్నారు. ఆయా కుటుంబ సభ్యులనుంచి ఫారమ్-7పై దృఢీకరణ తీసుకొని, చనిపోయినవారి పేర్లను తొలగించాలని సూచించారు. అలాగే డూప్లికేషన్, వలస వెళ్లిపోయిన వారి పేర్లను తొలగించాలన్నారు. వ్యక్తులు వాస్తవంగా ఎక్కడ స్థిరంగా నివాసం ఉంటున్నారో, అక్కడి జాబితాల్లోనే వారి పేర్లను చేర్చాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యటించి, పరిశీలన, పర్యవేక్షణ, తనిఖీ ద్వారా ఖచ్చితమైన ఓటర్ల జాబితాలు తయారవుతాయని సూచించారు. పోలింగ్ స్టేషన్ల మార్పుపై ఎన్నికల కమిషన్ స్థాయిలో నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. క్లెయిములు, అభ్యంతరాల జాబితాలను రాజకీయ పార్టీలకు ఇవ్వాలని సూచించారు. కొత్తగా నియమితులైన బూత్ లెవెల్ అధికారులకు, ఓటర్ల జాబితాల సవరణపై తప్పనిసరిగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. తుది జాబితా తయారీకి మరో 20 రోజులు వరకు సమయం ఉందని, ఈ లోగా అన్నిటినీ మరోసారి పరిశీలించి, తప్పులను సవరించి, ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను తయారు చేయాలని సిఇఒ ఆదేశించారు.

జల్లా కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వివరించారు. జిల్లా ప్రత్యేకతలు, జనాభా, ఓటర్ల సంఖ్య, స్త్రీపురుష నిష్పత్తి, పోలింగ్ బూత్‌లు, బూత్‌ల మార్పులు వచ్చిన వినతులు తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, ఆర్డీఓలు ఎంవి సూర్యకళ, శేష శైలజ, ఎం.అప్పారావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు సూర్యనారాయణ, సుదర్శనదొర, వెంకటేశ్వరరావు, పద్మలత, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ మహేష్, వివిధ మండలాల తాశీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అంతిమ యుద్ధానికి శంఖారావం పూరిస్తోన్న చైతన్య రథం

ఏపీ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. గత ఎన్నికల్లో ఒకే ఒక్క అసెంబ్లీ స్థానాన్ని, అరుశాతం ఓట్లను సాధించిన జనసేన ఈసారి కంగ్‌మేకర్‌గా అవతరించాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. విమర్శలు, ప్రతివిమర్శలతో ఇరు పార్టీల మధ్య పొరు హోరాహోరీగా సాగుతోంది.

ఎన్నికల చైతన్య రథం తరహాలో.. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కోసం ప్రచారం చేయాలనే ఉద్దేశంతో ఉన్న పవన్ దీనికోసం ప్రత్యేకంగా ఒక వాహనాన్ని తయారు చేయిస్తున్నారు. వాన్నవానికి విజయదశమి నుంచే యాత్ర ప్రారంభించాలనుకున్నప్పటికీ ఒప్పుకున్న సినిమాలను పూర్తిచేసిన తర్వాత యాత్ర చేయాలని నిర్ణయించారు. అతి త్వరలోనే బస్సు యాత్రకు ఆయన శ్రీకారం చుట్టబోతున్నారు. మొదట పులెలో వాహనం సిద్ధం చేసినప్పటికీ పవన్ కల్యాణ్ సూచనల మేరకు దాన్ని హైదరాబాద్ కు తరలించారు. 1983లో తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు ఎన్టీఆర్ కోసం రూపొందించిన చైతన్య రథంలాగే దీన్ని కూడా సిద్ధం చేస్తున్నారు.

360 డిగ్రీల కోణంలో వాహనానికి సెక్యూరిటీ దేశవ్యాప్తంగా టీటైమ్ బెటెలెట్ తో పేరు తెచ్చుకున్న యువ పారిశ్రామికవేత్త ఉదయ్ ఈ చైతన్యరథాన్ని పర్యవేక్షిస్తున్నారు. జరుగుతున్న పనులను పవన్ కల్యాణ్ కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. సినిమా కథానాయకులకు ఉండే క్యారీవ్యాన్ లా కాకుండా పూర్తిగా రాజకీయాల కోసం ఉపయోగించేలా సిద్ధం చేస్తున్నారు. అరుగురు వ్యక్తులు కూర్చొని చర్చించుకునేలా వాహనం లోపల సిట్టింగ్ రూమ్ ఏర్పాటు చేశారు.

360 డిగ్రీల కోణంలో వాహనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించేలా సీసీ కెమెరాలున్నాయి. వాహనానికి రెండువైపులా బాడీగార్డులు నిలబడటానికి, జీపీఎస్ ట్రాకింగ్, వాహనం లోపలి నుంచి పవన్ పైకి వచ్చేలా పవర్ లిఫ్ట్ సిస్టం సిద్ధమవుతోంది. ప్రజలతో మాట్లాడే సమయంలో చిన్న డయాస్ ల డిజైన్ చేయడంతోపాటు సౌండ్ సిస్టం, లైటింగ్ ఉన్నాయి.

బాడీకి మిలిటరీకి చెందిన ఆకుపచ్చ రంగు త్వరలోనే ప్రారంభమయ్యే యాత్రను ఎన్నికలు జరిగేవరకు పొడిగించడంతోపాటు తర్వాత కూడా ప్రచారానికి ఉపయోగించాలన్న ఉద్దేశంతో పవన్ కల్యాణ్ ఉన్నారు. అందుకు తగ్గట్లుగా అవసరమైన హంగులను ఈ వాహనానికి అమరుస్తున్నారు. బాడీ దృఢంగా ఉండటంతోపాటు మిలిటరీకి చెందిన ఆకుపచ్చ రంగు ఉపయోగిస్తున్నారు. వాహనానికి రెండువైపులా బార్‌లు, ప్లేట్‌ఫామ్స్, ఒకవైపు ఆరుగురు, మరోవైపు ఇంకో ఆరుగురు బాడీ గార్డులు నిలబడేలా రూపొందించారు. చైతన్య రథం పనులన్నీ అతి త్వరలోనే పూర్తికాబోతున్నాయి. పవన్ యాత్ర చేయడమే తరువాయి.!

గాయకుడు యశశ్వికి ఘన సన్మానం

పెతాపురం, (విశాఖ సమాచారమ్): శ్రీ చైతన్య స్కూల్లో సింగింగ్ ఐకాన్ తన పాటల ద్వారా తెలుగు ప్రజల హృదయాలలో భారత దేశంలో కోట్లాదిమంది హృదయాలను గెలుచుకుని తన అద్భుతమైన గాత్రంతో జీ టీవీ వారు నిర్వహించిన స.రి.గ.మ.ప. పాటల పోటీలలో విజేతగా నిలిచిన కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజ్ హౌస్ సర్జన్ కోర్సు చేస్తున్న డాక్టర్ కొండేపూడి విశ్యేక్ శ్రీ చైతన్య స్కూల్ పెతాపురం బ్రాంచ్ కి రావడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు . అతి చిన్న వయసులోనే 35 సినిమాలు పాటల పాడి అనేక రకాల ప్లేబేక్ అల్బమ్ సాంగ్స్ ప్రజలను ఎంతో ఆకట్టుకున్నారు . ఇప్పుడు ఉన్న జనరేషన్లో సింగింగ్ ఐకాన్ మన కాకినాడకు చెందిన యశశ్వి తన పూర్వ ఉపాధ్యాయులను కలుస్తూ ఒకప్పుడు ప్రస్తుత శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ ఆర్ మంగేష్ స్కూల్ కి వచ్చి కలవడం మాకు చాలా ఆనందంగా ఉందని అందుకుగాను పెతాపురం రీజనల్ కోఆర్డినేటర్ పి శ్రీనివాస్ ప్రిన్సిపల్ ఆర్ మంగేష్ యశశ్విని శాలువాతో సత్కరించారు .మన స్కూల్లో అంతర్జపరిశోధన సమస్త నాసా ప్రాజెక్ట్ చేస్తున్న విద్యార్థినీ విద్యార్థులు అందరూ డాక్టర్ యశశ్వి అభినందించారు. నాకు ఇలా సన్మానించడం స్కూల్ యాజమాన్యానికి విద్యార్థులకు నేను ఎంతో రుణపడి ఉంటానని ఆయన అన్నారు.

ఓటు నమోదు ప్రక్రియను సజావుగా నిర్వహించండి



విజయనగరం: ఓటు నమోదు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, అర్హులైన వారు ఎవరూ కూడా అవకాశం కోల్పోవడానికి వీలుగా లేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం జిల్లాకు విచ్చేసిన ఆయన డెంకాడ మండలం మోదవలస పంచాయితీ పరిధిలోని గొండయ్యపాలెం పోలింగ్ కేంద్రానికి ఆయన సందర్శించారు. సాధారణ, ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఫారం -6, 18, 19 లకు సంబంధించిన వివరాలను సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆన్లైన్, ఆఫ్లైన్ విధానంలో జరుగుతున్న ఓటు నమోదు ప్రక్రియను సరిచూసుకొని ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, నిర్ణిత కాలంలో శత శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

పర్యటనలో ఆయన వెంట జల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీవో సూర్యకళ, డెంకాడ, విజయనగరం తహశీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

12 వ వార్డు లో భక్తులకు అన్నదానం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): లింగేశ్వర ఆలయంలో అన్న సమారాధన ఆరిలోవ నెహ్రూ నగర్ శ్రీ ఉమా నాగ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 12వ వార్డు కార్పొరేటర్ రోహిణి రామన్ 13వ వార్డు కార్పొరేటర్ సునిత సత్యనారాయణ, వారి చేతుల మీదుగా అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. శివారు గ్రామాల నుంచి భక్తులు సుమారుగా 3000 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో12 వ వార్డు వైసీపీ అధ్యక్షులు కస్తేటి సుబ్బారెడ్డి, గౌరవ అధ్యక్షులు కే.వై కోటేశ్వరరావు, కార్యదర్శి ఎమ్. వి.రావు కోశాధికారి,అప్పలనాయుడు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పార్వతీపురం ప్రాంతం ప్రజల చిరకాల కోరిక నెరవేరుస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలను 600 కోట్ల రూపాయలు నిధులతో ఏర్పాటు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ వైద్య కళాశాల ను 600 కోట్లు నిధులు తో పరిపాలన అనుమతుల జీఓ జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కి తమ ప్రాంత ప్రజలు తరుపున కృతజ్ఞతలు తెలియచేసిన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు తద్వారా కృతజ్ఞతలు తెలియచేసిన నియోజకవర్గం వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలుపార్వతీపురం మన్యం జల్లా కేంద్రంలో పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో శనివారం ప్రధాన రహదారి పై గల డా, బిఆర్ అంబేద్కర్ విగ్రహంనకు రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అంతా కలిసి తమ ప్రాంతంలో ప్రభుత్వ వైద్య కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ జీ జారీ చేసిన ఉత్తర్వులను స్థానిక ఎమ్మెల్యే ద్వారా తెలుసుకున్న శుభ సందర్భంగా వారంతా కలిసి ఎమ్మెల్యే ద్వారా రాష్ట్ర సీఎం వైఎస్ జగన్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే కి శాలువాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు ఒకరికి ఒకరు తినిపించుకుని సంతోషం వ్యక్తం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రాంత ప్రజల ఆశయానికి అభివృద్ధికి అనుగుణంగా నూతన జిల్లాను ఏర్పాటు చేయడమే కాకుండా ఆనాడు ప్రజా సంకల్ప పాదయాత్ర చేసిన సమయంలో మన ప్రాంతం వచ్చినప్పుడు మన ప్రజల వైద్య సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కారం చేసి చుపుతాను అని ఇచ్చిన మాట ప్రకారం ఇటీవల మన పార్వతీపురం జిల్లా ఆసుపత్రిని సుమారుగా 50 కోట్ల రూపాయల నిధులతో ఉన్నతీకరించడమే కాకుండా 600 కోట్ల రూపాయలు విడుదల చేస్తూ నూతన వైద్య కళాశాల ఏర్పాటుకు పరిపాలనా అనుమతులను కూడా మంజూరు చేసిన మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మన ప్రాంత ప్రజలు తరుపున అలానే తన తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూన్నాము అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మున్సిపల్ మరియు మూడు మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అక్వా రైతుల సరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

అక్వా రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో 30.11.2022 10.00 గంటలకు అమలాపురం గడియార స్తంభం సెంటర్ నుండి కలెక్టర్ గారి ఆఫీస్ వరకు పాదయాత్రగా వెళ్లి కలెక్టర్ గారికి వినతిపత్రం ఇచ్చే కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిఠాని బాలకృష్ణ ముమ్మిడివరం జనసేన కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో కోరారు.ఈ కార్యక్రమానికి అమలాపురం పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల జనసేన పార్టీ శ్రేణులు,జనసేనపార్టీ నాయకులు,కార్యకర్తలు,వీరమహిళలు మరియు అక్వా రైతులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సానబోయిన మల్లికార్జునరావు, గేదెల పుండరీష్, జక్కంశెట్టి పండు, దూదల స్వామి,మాదాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ ప్రోటీన్ ఫుడ్స్ ఉదయాన్నే తింటే చాలా మంచిదట

మీ రోజుని ప్రారంభించేందుకు ఇక్కడ కొన్ని హై ప్రోటీన్ వెజిటేరియన్ బ్రేక్‌ఫాస్ట్ రెసిపీస్ ఉంటాయి. ఇవి రుచికరమైనవి, అదే విధంగా పోషకాలతో నిండి ఉంటాయి.

మూంగ్ దాల్ చిల్లా..

ఓ కప్పు పెసరపప్పుని నీటిలో 2 నుంచి 3 గంటల పాటు నానబెట్టండి. ఇప్పుడు నానిన పప్పుని మిక్సీ గిన్నెలో వేసి కారం, అల్లం, జీలకర్ర వేస్ మిక్సీ పట్టాలి. ఇప్పుడు ఈ పిండిని ఓ గిన్నెలోకి తీసుకుని అందులో పసుపు, కొత్తిమీర, కొద్దిప ఇంగువ, ఉప్పు వేయండి. బాగా కలపండి. దోశపిండిలా ఈ పిండిని వేడి పెనంపై వేసి దోశలా వేయండి. దీనిని ఆలివ్ ఆయిల్‌తో రెండు వైపులా కాల్చి గ్రీన్ చట్నీతో తింటే ఆ రుచే వేరు.

ఓట్స్ ఇడ్లీ.. ముందుగా 2 కప్పుల ఓట్స్‌ని కొద్దిగా ఫ్రై చేసి మిక్సీలో వేసి మెత్తగా పొడర్‌లా చేయండి. పాన్ వేడి చేసి అర టేబుల్ స్పూన్, 1 టేబుల్ స్పూన్ ఆవాలు, 1 టేబుల్ స్పూన్ మినపప్పు, అర టేబుల్ స్పూన్ శనగపప్పు వేయండి. తర్వాత, సన్నగా తరగిన పచ్చిమిర్చి, క్యారెట్ తురుము, కొత్తిమీర తరుగు వేయండి. అర టీ స్పూన్ పసుపు, రుచికి తగినంత ఉప్పు వేసి ఫ్రై చేయాలి. పొడి చేసిన ఓట్స్‌లో కూరగాయలు, పప్పు వేయండి. పెరుగుతో బాగా కలపండి. ఇడ్లీ పిండి వేయండి. నెయ్యి రాసిన ఇడ్లీ ప్లేట్స్‌లో పిండి వేసి 15 నిమిషాల పాటు ఆవిరి మీద ఉడికించాలి. రెడీ అయ్యాక వేడివేడిగా సర్వ్ చేయండి.

పోహా.. మందపాటి ఆకులను కడిగి చిల్లు గిన్నెలో వేయండి. తర్వాత, 1 మీడియం సైజ్ ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కొత్తిమీర వేయండి. పాన్ వేడి చేసి పల్లీలు వేసి ఫ్రై చేయండి. అదే బణాలిలో అర టేబుల్ స్పూన్ వేసి జీలకర్ర వేసి కూరగయాలన్నీ వేసి 2 నుంచి 3 నిమిషాలు వేసి కాసేపు ఉడికించాలి. పసుపు, మెత్తగా చేసిన పోహ వేసి బాగా కలపాలి. మూతపెట్టి తక్కువ మంటపై ఉడికించాలి. పోహా చాలా పొడిగా అనిపిస్తే కొద్దిగా నీరు చల్లొచ్చు. చివరగా కొత్తిమీర, వేరుశనగ వేసి ఆస్వాదించడమే.

స్ప్రౌట్స్ సలాడ్.. ఇది చేసేందుకు మొలకలు, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, టమాటలు, పచ్చిమిర్చి, ఎర్ర మిరపకాయలు, చాట్ మసాలా, నిమ్మరసం, ఉప్పు, కొత్తిమీర అవసరం. శుభ్రం చేసిన మొలకలు తీసుకుని కాసేపు ఉడికించండి. మళ్ళీ నీటిని తీసి పెద్ద గిన్నెలో వేయండి. సన్నగా తరిగిన ఉల్లిపాయలు, టమాటలు, పచ్చిమిర్చి వేయండి. ఇప్పుడు అందులో కారం, చాట్ మసాలా వేసి బాగా కలపాలి. చివరగా ఉప్పు, నిమ్మరసం, కొత్తిమీర తరుగు వేసి ఎంజాయ్ చేయడమే.

ఓవర్ నైట్ సోక్డ్ చియా పుడ్డింగ్.. ఓ గిన్నె తీసుకుని అందులో పాలతో పాటు చియా గింజలు వేయండి. 5 నుంచి 10 నిమిషాల కలిపండి. తక్కువ కేలరీల స్వీటెనర్ వేసి కలపాలి. కనీసం 2 నుంచి 3 గంటలు లేదా మొత్తం రాత్రంతా ఫ్రిజ్‌లో పెట్టండి. మరుసటి రోజు తాజా పండ్లు, గింజలు వేయండి. సూపర్ బ్రేక్‌ఫాస్ట్ రెడీ.

పనీర్ బుర్జి.. బణాలిలో నూనె వేసి వేడి చేయండి. ఉల్లిపాయలు వేసి గోల్డెన్ కలర్ వచ్చే వరకూ వేయించండి. తర్వాత వెల్లుల్లి, అల్లం, క్యాప్సికమ్, కొత్తిమీర, జీలకర్ర పొడి, పసుపు వేయండి. టొమాటో ప్యూరి వసి బాగా కలపాలి. పనీర్ ముక్కలు వేసి 5 నిమిషాల పాటు ఉడికించాలి. రుచికి సరిపడా ఉప్పు వేయండి.

ఈ పుడ్స్ లో మెగ్నీషియం పుష్కలంగా లభిస్తుంది

మెగ్నీషియం చాలా ముఖ్యమైన ఖనిజం. మెగ్నీషియం శరీర భాగాలు సక్రమంగా పని చేసేందుకు పనికొచ్చే పోషకం. ఇది DNA సింథెసిస్ కు ఎంతో అవసరం. అలాగే ఇది జీవక్రియను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. మెగ్నీషియం శక్తిని ఉత్పత్తి చేస్తుంది. రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. ఇది శరీరంలో అనేక రసాయన ప్రతిచర్యలను ప్రాసెస్ చేయడంలో పాల్గొంటుంది.

మెగ్నీషియం గుండె, కండరాలు, మూత్రపిండాలను బలంగా ఉంచడానికి పొటాషియం, జింక్, కాల్షియం వంటి ఇతర ముఖ్యమైన ఖనిజాలతో పాటు పనిచేస్తుంది. మెగ్నీషియం బలమైన ఎముకలు మరియు దంతాలను నిర్మించడంలో కూడా సహాయపడుతుంది.

అల్జీమర్స్, మధుమేహం, గుండె జబ్బులు వంటి కొన్ని వ్యాధులను నివారించడానికి శరీరానికి సరిపడ మెగ్నీషియం తీసుకోవాలి. శరీరానికి రోజూ 400 మిల్లీగ్రాముల మెగ్నీషియం అవసరం. అంతకంటే తక్కువ మెగ్నీషియం తీసుకుంటే అది వివిధ సమస్యలకు దారి తీస్తుంది. ఇన్సులిన్ నిరోధకత, తరచుగా తలనొప్పి, రక్తపోటు, గుండె జబ్బులు మరియు అటెన్షన్ డెఫిసిట్ హైపర్యాక్టివిటీ డిజార్డర్‌కు దారితీయవచ్చు. అందువల్ల, ఆహారంలో మెగ్నీషియం అధికంగా ఉండే ఆహారాలను ఎక్కువగా చేర్చుకోవాలి.

మెగ్నీషియం అధికంగా ఉండే 11 ఆహారాల జాబితా ఇక్కడ ఉంది.

1. డార్క్ చాక్లెట్ ఆరోగ్యకరమైనది. ఇందులో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. డార్క్ చాక్లెట్ యొక్క 1 చదరపు ముక్కలో 95 mg మెగ్నీషియం ఉంటుంది. ఇది రోజువారీ విలువలో 24 శాతం. డార్క్ చాక్లెట్‌లో మెగ్నీషియం కాకుండా, కాపర్, ఐరన్, మాంగనీస్ కూడా ఉంటాయి.

2. అవోకాడోలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. మధ్యస్థ-పరిమాణంలో ఉండే ఒక అవోకాడోలో 58 మిల్లీగ్రాముల మెగ్నీషియం ఉంటుంది. ఇది రోజువారీ విలువలో 15 శాతం. అవకాడోలో పొటాషియం, బి విటమిన్లు మరియు విటమిన్ కె కూడా ఉంటాయి.

3. క్వినోవా బరువు తగ్గడానికి అత్యంత ఆరోగ్యకరమైన ఆహారాలలో ఒకటి. ఇందులో మెగ్నీషియం పుష్కలంగా ఉండటంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఒక కప్పు వండిన క్వినోవాలో 118 మిల్లీగ్రాముల మెగ్నీషియం ఉంటుంది. క్వినోవాలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది మీ కడుపుని ఎక్కువ కాలం పాటు నిండుగా ఉంచుతుంది.

4. బచ్చలికూరతో కూడిన ఆకుకూరలు మెగ్నీషియంతో నిండి ఉంటాయి. ఒక కప్పు వండిన బచ్చలికూరలో 157 మిల్లీగ్రాముల మెగ్నీషియం ఉంటుంది. ఇది రోజువారీ సిఫార్సు విలువలో 39 శాతం. బచ్చలికూర మాత్రమే కాదు, కాలే, ఆవాలు మరియు టర్నిప్ ఆకుకూరలు కూడా గణనీయమైన మొత్తంలో మెగ్నీషియం కలిగి ఉంటాయి.

5. బాదం పప్పులు మెగ్నీషియంతో నిండి ఉంటాయి. ఆరోగ్యకరమైన చిరుతిండిగా తింటారు. ఒక ఔన్స్ బాదంపప్పులో 75 మిల్లీగ్రాముల మెగ్నీషియం ఉంటుంది. ఇది రోజువారీ విలువలో 19 శాతం. బాదంపప్పు ఫైబర్ మరియు మోనోశాచురేటెడ్ కొవ్వుకు మంచి మూలం.

6. బ్లాక్ బీన్స్‌లో మెగ్నీషియం గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ½ కప్పు బ్లాక్ బీన్స్‌లో 60 మిల్లీగ్రాముల మెగ్నీషియం ఉంటుంది. ఇది రోజువారీ సిఫార్సు విలువలో 15 శాతం. మీరు బ్లాక్ బీన్ డిప్ చేయడం ద్వారా బ్లాక్ బీన్స్‌ని పొందవచ్చు లేదా మీరు వాటిని మీ సూప్‌లలో జోడించవచ్చు.

7. అరటి పండ్లు మెగ్నీషియం, పొటాషియం మరియు మాంగనీస్ వంటి అన్ని రకాల ముఖ్యమైన ఖనిజాలతో నిండి ఉన్నాయి. ఒక మధ్య తరహా అరటి పండులో 32 మిల్లీగ్రాముల మెగ్నీషియం ఉంటుంది. ఇది రోజువారీ సిఫార్సు విలువలో 8 శాతం. అరటిపండ్లు రక్తపోటును తగ్గిస్తాయి మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

8. గుమ్మడి కాయ గింజలలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. 1/8 కప్పు ఎండిన గుమ్మడికాయ గింజలలో 92 మిల్లీగ్రాముల మెగ్నీషియం ఉంటుంది. ఇది రోజువారీ సిఫార్సు విలువలో 23 శాతం. గుమ్మడికాయ గింజలలో మోనోశాచురేటెడ్ కొవ్వులు, ఐరన్, ఫైబర్ మరియు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా పుష్కలంగా ఉంటాయి.

9. సంపూర్ణ గోధుమ గింజలు గోధుమలు, వోట్స్, బార్లీ, బుక్వీట్ మరియు క్వినోవా వంటి అన్ని తృణధాన్యాలు మెగ్నీషియం యొక్క అద్భుతమైన మూలాలు. ఒక కప్పు మొత్తం గోధుమ పిండిలో 160 %ఎస్త్ర% మెగ్నీషియం ఉంటుందిబీ బుక్వీట్‌లో 65 mg మెగ్నీషియం ఉంటుంది, ఇది రోజువారీ సిఫార్సు విలువలో 16 శాతం.

10. యోగర్ట్ లో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఒక కప్పు యోగర్ట్ లో 46.5 మిల్లీగ్రాముల మెగ్నీషియం ఉంటుంది. ఇది రోజువారీ విలువలో 12 శాతం. ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియాను నిర్వహించడం నుండి కండరాలు మరియు ఎముకలను బలోపేతం చేయడం వరకు పెరుగు శరీరానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తుంది.

హైబీపి.. గుండెకి ఎందుకు మంచిది కాదంటే

అధిక రక్తపోటు ధమనులను దెబ్బతీయడం వాటిని తక్కువ సాగేలా చేయడం, గుండెకు రక్తం, ఆక్సిజన్ ప్రవాహాన్ని తగ్గించడం, రక్తనాళాలు కష్టపడి,సమర్థంగా పనిచేయడం ద్వారా మీ ప్రసరణ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. ఇది కణజాలం, అవయవానికి నష్టం కలిగిస్తుంది. ఇది గుండె జబ్బులకు కారణమవుతుంది.

కళ్ళు కనిపించకపోవడం.. హైబీపి కళ్ళకు రక్తాన్ని సరఫరా చేసే చిన్న రక్త నాళాలను కూడా దెబ్బతీస్తుంది. ఇది రెటినోపతికి కారణం కావొచ్చు. ఇది కంటి వెనుక కాంతి సున్నితమైన కణజాలంలో రక్త నాళాలకు నష్టం కలిగిస్తుంది. ఇది కంటిలో రక్తస్రావం, అస్పష్టమైన చూపు, దృష్టి పూర్తిగా పోయేందుకు దారితీస్తుంది. అధిక రక్తపోటు కారణంగా కళ్ళకు రక్తప్రసరణ అడ్డుపడడం వల్ల కూడా ఆప్టిక్ నరాలు దెబ్బతింటాయి. మళ్ళీ కంటి లోపల రక్తస్రావం, దృష్టి కోల్పోవడానికి కారణమవుతుంది.

గుండె సమస్యలు.. హైబీపి మెదడు సహా శరీరంలోని వివిధ భాగాలకు రక్త ప్రసరణ, ఆక్సిజన్‌ని తగ్గిస్తుంది. ఇది జ్ఞాపకశక్తి, ఆలోచనా సమస్యలను కలిగిస్తుంది. హైబీపి వల్ల గుండెలోని రక్తనాళాలు, ధమనులకు కలిగే నష్టమే మెదడులోని ధమనులకు కూడా జరుగుతుంది. మెదడుకు అనుసంధానించ బడిన ధమనులలో ఎక్కువ అడ్డంకులు ఏర్పడినప్పుడు, అది స్ట్రోక్‌కి దారి తీస్తుంది. మెదడులోని కొంత భాగం తగినంత రక్తం, ఆక్సిజన్‌ని పొందలేకపోతే, కణాలు నశించడం జరుగుతుంది. ఇది తలనొప్పి, వికారం, దృష్టి సమస్యలు, మూర్ఛ సహా నరాల సంబంధిత లక్షణాలకు దారి తీస్తుంది.

కిడ్నీలపై ఎఫెక్ట్.. కిడ్నీలకు ముఖ్యమైన పాత్ర ఉంది. ఇది శరీరం నుండి వ్యర్థాలు, యాసిడ్, అదనపు ద్రవాన్ని తొలగిస్తుంది. అందువల్లే మీ రక్తంలో నీరు, లవణాలు, సోడియం, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం వంటి ఖనిజాల సరైమన సమతుల్యతను కాపాడుతుంది.

అనేక విధాలుగా, అధిక రక్తపోటు మీ మూత్రపిండాలకు దారి తీసే పెద్ద రక్త నాళాలకు, మీ మూత్రపిండాలలో చిన్న నాళాలను దెబ్బతీస్తుంది. చివరికీ, మీ హైబీపీ ట్రీట్‌మెంట్ చేయకుండా, నియంత్రణ లేకుండా వదిలేస్తే, అది కిడ్నీలను పని చేయకుండా నిరోధించొచ్చు. ఇది కిడ్నీ సమస్యలకు దారి తీస్తుంది.

లైంగిక సమస్యలు.. మాయో క్లినిక్ ప్రకారం, హైబీపి ఉన్న మగవారు అంగస్తంభన సమస్యను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఎందుకంటే హైబీపి వల్ల పరిమిత రక్తప్రవాహం పురుషాంగానికి రక్తం ప్రవహించకుండా అడ్డుకుంటుంది. ఆరోగ్య శరీరం వివరిస్తుంది. పురుషులలానే స్త్రీలు కూడా హైబీపి కారణంగా లైంగిక సమస్యలను ఎదుర్కోవచ్చు. యోనికి రక్తప్రసరణ తగ్గడం వల్ల కోరికలు, ఉద్రేకం తగ్గడం, యోని పొడిబారడం, ఉద్వేగం సాదించడంలో ఇబ్బంది ఉంటుందని మాయో క్లినిక్ చెబుతోంది.

ప్రతి రోజు బీట్ జ్యూస్ తాగుతున్నారా?

దుంపలు ఆరోగ్యకరమైన కూరగాయలలో ఒకటి. భారతీయులు దుంపలను సలాడ్‌తో తినడానికి ఇష్టపడతారు. చాలా మంది దీనిని ఉడికించిన తర్వాత తినడానికి ఇష్టపడతారు. బీట్‌రూట్ రసం విటమిన్లు, ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ యొక్క అద్భుతమైన మూలం, ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది, హిమోగ్లోబిన్ స్థాయిలను మరియు కణాలకు ఆక్సిజన్ పంపిణీని పెంచుతుంది. దుంపలలో ఐరన్ ఉండటం వల్ల శరీరంలో రక్త కొరతను తీర్చడానికి దుంపలను తినమని వైద్యులు కూడా సిఫార్సు చేస్తున్నారు. అయితే బీట్‌రూట్ జ్యూస్ ఎక్కువగా తాగడం వల్ల శరీరానికి చాలా హానికరం తెలుసా? అవును, దుంపలు ప్రయోజనాలు ఉన్నాయి కానీ దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి.

శరీరంలో ట్రై గ్లిజరాయిడ్ల శాతం తగ్గించడానికి ఇది ఉపయోగపడుతుంది. ట్రై గ్లిజరాయిడ్లు తగ్గటం వల్ల రక్తం లోని కొవ్వు కూడా తగ్గుతుంది.శరీరం లో సహజం గా హార్మోనులు ఉత్పత్తి కావడానికి బీట్ రూట్ సహకరిస్తుంది.ఒక్క మాటలో చెప్పాలంటే అనేక రకాల వ్యాధుల నివారణ లో బీట్ రూట్ ని వాడతారు.ఇన్ని సుగుణాలున్నా ఇది కొంచెం ప్రమాదకరం కూడా.

"మెరిసేదంతా బంగారం కాదు".బీట్ రూట్ అధ్భుతం గా ఉన్నా మన ఆరోగ్యానికి మెలే చెయ్యాలన్న నియమం లేదు.దీనిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎన్ని ప్రయోజనాలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉంటాయి.

బీట్‌రూట్ జ్యూస్ ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో ఎలాంటి వ్యాధులు వస్తాయో తెలుసుకుందాం -

బిటురియా: దుంపలు తిన్న తర్వాత ఎరుపు లేదా గులాబీ రంగులో ఉండే మూత్రాన్ని బిటురియా అంటారు. శరీరంలో ఐరన్ లోపం ఉన్నవారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది.

మూత్రపిండాల్లో రాళ్లు : పరిశోధన ప్రకారం, దుంపలలో ఆక్సలేట్లు పుష్కలంగా ఉంటాయి మరియు కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి ఒక కారణం కావచ్చు. దుంపలు మూత్ర ఆక్సలేట్ విసర్జనను పెంచుతాయి, ఇది శరీరంలో కాల్షియం ఆక్సలేట్ రాళ్ల అభివృద్ధికి దారితీస్తుంది. అందువల్ల, కిడ్నీలో రాళ్లతో బాధపడే వారు దుంపలు లేదా దుంప రసం తీసుకోవడం మానేయాలని వైద్యులు సలహా ఇస్తారు.

అనాఫిలాక్సిస్ : బీట్‌రూట్ ఎక్కువగా తినడం వల్ల అనాఫిలాక్సిస్ వస్తుంది. దీని ఫలితంగా శరీరంలో తీవ్రమైన అలెర్జీ సంభవించవచ్చు. ఎర్రటి చర్మంపై దద్దుర్లు, దురద, వాపు, గురక, దద్దుర్లు, గొంతు నొప్పి మరియు బ్రోంకోస్పాస్మ్ కూడా సంభవించవచ్చు.

స్టూల్ రంగు మార్పు: బీట్‌రూట్ తీసుకోవడం వల్ల మలం ఎర్రగా మారవచ్చు. నలుపు మరియు తారు మలం కూడా బిటురియా యొక్క లక్షణాలు కావచ్చు.

కడుపు నొప్పి : బీట్‌రూట్‌లో నైట్రేట్‌లు ఉంటాయి. US డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ అండ్ హ్యూమన్ సర్వీసెస్ ప్రచురించిన ప్రకారం, శరీరంలో నైట్రేట్‌లు అధికంగా ఉండటం వల్ల కడుపు నొప్పి వస్తుంది. అలాగే బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల కడుపు నొప్పి వస్తుంది.

కాలేయం దెబ్బతింటుంది : పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, బీట్‌రూట్‌ను అధికంగా తీసుకోవడం వల్ల కాలేయంలో లోహ అయాన్‌లు పేరుకుపోతాయి, ఇది తీవ్రమైన కాలేయ నష్టాన్ని కలిగిస్తుంది.

కాల్షియం లోపం : నివేదికల ప్రకారం, బీట్‌రూట్ రసం ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో కాల్షియం స్థాయిలు తగ్గుతాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వారి శరీరంలో కాల్షియం స్థాయిలు తక్కువగా ఉన్న స్త్రీలు బీట్‌రూట్ రసం లేదా దుంపలను ఎక్కువగా తినకూడదు.

వీటిని ఎక్కువగా తింటున్నారా? పొంచి ఉన్న మైగ్రేన్

బిజీ లైఫ్ స్టైల్, పెరుగుతున్న ఒత్తిడి కారణంగా నేడు చాలా మంది మైగ్రేన్, తలనొప్పి సమస్యలతో బాగా సతమతబవుతున్నారు. సైనసైటిస్, ఒత్తిడి, మానసిక ఆందోళన వంటి కారణాలను పక్కన పెడితే మనం తీసుకునే కొన్ని ఆహార పదార్థాలు కూడా మైగ్రేన్ వంటి తీవ్రమైన తలనొప్పికి దారి తీస్తాయి. అలాగే కొన్ని అలవాట్లు కూడా మైగ్రేన్‌కు దారి తీస్తాయి. ముఖ్యంగా ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లు ఉన్నవారికి మైగ్రేన్ ఎక్కువగా వస్తుందంటున్నారు నిపుణులు. పొగాకు పదార్థాలు శరీరంలో సెరోటోనిన్ స్థాయులను ప్రభావితం చేస్తాయని, ఇది తీవ్రమైన తలనొప్పికి కారణమవుతాయని హెచ్చరిస్తున్నారు. కాబట్టి వెంటనే ఈ అలవాట్లు వదిలేసుకోవాలని సూచిస్తున్నారు.

కేక్, బ్రెడ్: కేక్, బ్రెడ్‌లను ఈస్ట్‌తో తయారు చేస్తారు. ఇవి అందరికీ సరిపడవు. ముఖ్యంగా బ్రెడ్ వంటి బేకింగ్ పదార్థాల్లో టైరమైన్ అనే పదార్థం ఉంటుంది. ఇది తీవ్రమైన మైగ్రేన్ నొప్పిని కలిగిస్తుంది.

లో క్యాలరీ ఫుడ్స్.. తక్కువ క్యాలరీలున్న ఆహార పదార్థాలు తినడం వల్ల కూడా తలనొప్పి తలెత్తుతుంది. దీని కారణంగా, రక్తపోటు కూడా నియంత్రణలో ఉండదు. అంతేకాదు సమయానికి ఆహారం తీసుకోకపోతే తలనొప్పి వస్తుంది.

చాక్లెట్లు: చాక్లెట్లో టైరమైన్ ఉంటుంది. ఇది మీకు తలనొప్పిని కలిగిస్తుంది. కాబట్టి తలనొప్పి సమస్యల నుంచి దూరం ఉండాలంటే చాక్లెట్లు పరిమితంగా తీసుకోవాలి.

టీ, కాఫీలు: టీ, కాఫీల్లో పెద్ద మొత్తంలో కెఫిన్ ఉంటుంది. అందుకే వీటికి త్వరగా బానిసవుతారు. దీనివల్ల తలనొప్పితో పాటు అలసట, మానసిక ఆందోళన వంటి సమస్యలు అధికమవుతాయి. నిజానికి, ఒకసారి కెఫిన్‌కు బానిసలైతే, దాని నుండి బయటపడటం చాలా కష్టం.

ఊరగాయలు: ఊరగాయలు, చీజ్ వంటి ఆహారాలలో టైరమైన్ అధిక మొత్తంలో ఉంటుంది. వీటిని మోతాదుకు మించి తీసుకుంటే మైగ్రేన్ సమస్యలు ఎక్కువవుతాయి.

పొగ తాగని వారిలో ఊపిరితిత్తుల క్యాన్సర్

నేషనల్ క్యాన్సర్ రిజిస్ట్రీలో ఊపిరితిత్తుల క్యాన్సర్ మొదటి స్థానంలో ఉంది. ఇప్పుడు ఈ వ్యాధికి సంబంధించి ఓ నూతన పరిశోధన వెలుగులోకి వచ్చింది. కిల్లింగ్స్ క్యాన్సర్ రోగుల్లో 50 శాతం మంది పొగతాగే అలవాటు లేని వారని, అందులో 70 శాతం మంది 50 ఏళ్ల లోపు వారేనని తేలింది. ఊపిరితిత్తుల క్యాన్సర్ బాధితులందరూ 30 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు నుంచి ధూమపానం చేయనివారేనని గుర్తించారు. మహిళలు కూడా ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్క్వామస్ కార్సినోమా కంటే చాలా ప్రాణాంతకమైన క్యాన్సర్ రకం అడెనోకార్సినోమా కేసులు కూడా యువతలో కనిపిస్తున్నాయని చెప్పారు. మెండాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చెస్ట్ ఓంకో-సర్జరీ అండ్ లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఛైర్మన్ డాక్టర్ అరవింద్ కుమార్ నేతృత్వంలోని బృందం.. మార్చి 2012 నుంచి నవంబర్ 2022 మధ్య చికిత్స పొందిన వారి వివరాలను ట్రాక్ చేసింది. ఈ సందర్భంగా ఔట్ పేషెంట్ దవాఖానకు వచ్చే రోగులను పరిశీలించారు. ఇందులో ఊపిరితిత్తులకు సంబంధించిన వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిలో 30 ఏళ్ల లోపు వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తేలింది. 304 మంది రోగులపై చేసిన పరిశోధనలో పెద్ద సంఖ్యలో పొగ తాగని వారు కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతున్నారని తేలింది.

60 ఏళ్లు పై బడిన వారిలో ఊపిరితిత్తుల క్యాన్సర్ ఎక్కువగా నమోదయ్యే పాశ్చాత్య దేశాలలో కాకుండా భారతదేశంలోనూ ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులలో 10 శాతం మంది 40 ఏళ్లలోపు వారే. ఊపిరితిత్తుల క్యాన్సర్ ధూమపానం చేసేవారిలో, ధూమపానం చేయనివారిలో దాదాపు ఒకే విధంగా ఉంటుందని కనుగొన్నారు. యువతే ఎక్కువగా ఈ ప్రమాదానికి గురవుతున్నారని వివరించారు. బయటి నుంచి ఊపిరితిత్తులను కప్పి ఉంచే కణాలు క్యాన్సర్‌గా మారినప్పుడు అడెనోకార్సినోమా ఏర్పడుతుంది.

కార్సినోమా.. వాయుమార్గాల కణాలను ప్రభావితం చేస్తుంది. స్టేజ్ 3, స్టేజ్ 4 లో క్యాన్సర్ నిర్ధారణ అవుతుందనే ఆందోళన కూడా ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రోగుల చికిత్స సవాల్‌గా మారుతుంది. కానీ ప్రస్తుత పరిశోధన ప్రకారం.. ఈ దశలలో యువ రోగులు శారీరకంగా వారి కార్యకలాపాలలో 85 శాతం చేయగలరు. కచ్చితమైన వ్యాధిని గుర్తించలేని అనేక సందర్భాలు ఉన్నాయి. టీబీకి చికిత్స పొందుతున్న రోగులలో చాలా మంది ఉన్నారు. కాబట్టి ప్రమాదం అనేది ఎప్పటికైనా ప్రమాదమే. అందుకే అప్రమత్తంగా ఉండటం చాలా అవసరం.

వైద్య విద్యకు మధ్యలోనే పులుస్టాప్.. యుపిఎస్‌సి ఫలితాల్లో నాలుగో ర్యాంక్

ఐఏఎస్ ఆఫీసర్ కావాలని చాలా మంది అనుకుంటారు. కానీ ఆ స్థానంలోకి వెళ్లేది మాత్రం కొందరు మాత్రమే ఉంటారు. ఇంకొందరు నిద్రాహారాలు మాని చదివినా, కోచింగ్ తీసుకున్నా కూడా.. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేరు. అయితే మరికొందరు మాత్రం ఎలాంటి శిక్షణ తీసుకోకుండానే తమ కలలను సాకారం చేసుకుంటూ ఉంటారు. అలాంటి ఆదర్శవంతమైన వారిలో.. ఆర్టికా శుక్లా ఒకరు. ఎంబీబీఎస్ తర్వాత ఐఏఎస్ అధికారి కావాలని నిర్ణయించుకుంది. అయితే ఇందుకోసం ఎలాంటి కోచింగ్ తీసుకోకుండానే.. యుపిఎస్‌సి పరీక్షలో ఆల్ ఇండియా నాలుగో ర్యాంక్ సాధించారు. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఆర్టికా శుక్లా.. కుటుంబ నేపథ్యానికి సంబంధించిన వివరాల్లోకి వెళితే..

ఉత్తరప్రదేశ్ వారణాసికి చెందిన ఆర్టికా శుక్ల ఎంబీబీఎస్ పూర్తి చేసింది. అనంతరం ఎండీ విద్యను అభ్యసిస్తుండగా.. ఐఏఎస్ అధికారి కావాలని నిర్ణయించుకుంది. ఆర్టికా తండ్రి బ్రజేష్ శుక్ల కూడా వైద్యుడే. ఆయన ప్రస్తుతం ఐఎంఏ కార్యదర్శిగా ఉన్నారు. ఇక ఆర్టికా సోదరుడు ఉత్కర్ష శుక్ల.. ఇండియన్ రైల్వే ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ అధికారిగా ఉన్నారు. ఇతను 2012లో యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ఆ సమయంలోనే ఆర్టికా శుక్లాకు ఐఏఎస్ అధికారి కావాలని నిర్ణయించుకుంది.

అనుకున్నదే తడవుగా ఎండీ విద్యకు స్వస్తి చెప్పి.. తన కలను సాకారం చేసుకోవడంపై దృష్టి పెట్టింది. ఇందుకోసం ఆమె ఎలాంటి కోచింగ్ తీసుకోలేదు. 2014లో ఆమె పరీక్షల సిద్ధమైంది. తన సోదరుడు ఇచ్చిన సలహాలు తీసుకుని, సొంతంగా ప్రిపేర్ అయింది. 2015లో యుపిఎస్‌సి ఆల్ ఇండియా నాలుగవ ర్యాంక్‌ను సాధించింది. అదే సంవత్సరంలో ఆర్టికా శుక్లాకు ఐఏఎస్‌లో మూడవ ర్యాంక్ సాధించిన జస్మీత్ సింగ్ అనే యువకుడు పరిచయం అయ్యాడు. 2017లో ఆర్టికా శుక్లా, జస్మీత్ సింగ్ వివాహం జరిగింది. ఈ వివాహానికి ప్రముఖ ఐఏఎస్ అధికారి టీనా దాబి కూడా హాజరయ్యారు. లక్ష్యాన్ని నిర్దేశించుకోవడమే కాకుండా.. చిత్తశుద్ధితో అనుకున్న స్థానానికి చేరుకున్న ఆర్టికా శుక్లా.. ప్రస్తుతం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ డివిజన్, గుంతకల్లు డివిజన్, హుబ్బళ్లి డివిజన్, గుంటూరు డివిజన్, నాందేడ్ డివిజన్, సికింద్రాబాద్ డివిజన్, సికింద్రాబాద్ వర్క్‌షాప్, మచిలీపట్నం

www.indianrailways.gov.in మరియు ireps.gov.in

ఇ-టెండర్ నోటీస్ నెం. జి/కె.కెనాల్/10/2022-23 తేదీ: 24.11.2022

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనులకు ఎదురుగా సూచించబడిన తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

1. టెండరు నెం. జి/కె.29/I/కెనాల్/21/22-23 పని పేరు : విజయవాడ డివిజన్ : విజయవాడ కోచుల (ఎస్‌కేపిఎం), ఆకేసిన, జడిగల మరియు ఇతర లోకేషన్లలో ఏసీ స్ప్లిట్/విండో స్పెన్ రూములలో ఏసి అవసరపు పనులు. పూర్తి చేయు కాలము:- 12 నెలలు. టెండరు విలువ (రూ) 16885664/- ధరావత్తు/ బిడ్ సెక్యూరిటీ (రూ) 234400/- టెండరు ధ్రువపత్రం ఫీజు: లేదు మూసివేయు తేదీ: 19.12.2022

1) టెక్నికల్ టెండరుదారుల్లో టెండరు మానేజర్ తేదీకి ముందు రోజు వరకు ఫ్రైస్ సమరువు/ మార్పుల చేయబడిన వెలసనలేని కొరకు మా వెబ్సైట్ www.ireps.gov.in సందర్శించుకునలరని ప్రాధాయపడుతున్నాము.

డివిజనల్ ట్రైక్ట్ మేనేజర్, (ఎలక్ట్రికల్) విజయవాడ.

A1394

టెండరు పూరణలు/పరిరణలు/ విజయధరలు, మరియు టెండరు డాక్యుమెంట్లు కొనిదేశీంచి కొరకు వెబ్సైట్ "http://www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

రాజా అటానమస్ కాలేజీలో విద్యార్థులకు రక్త పరీక్షలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): స్థానిక పిఠాపురం రాజా అటానమస్ కళాశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి సహకారముతో కళాశాల మహిళా సాధికారత విభాగము, రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు హెల్త్ క్లబ్ సంయుక్తముగా విద్యార్థులకు రక్త పరీక్షలను చేయించే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డా. బి.వి. తిరుపాణ్యం మాట్లాడుతూ సామాజికముగా, కుటుంబ పరంగా స్త్రీల ప్రాధాన్యత, వారి ఆరోగ్యం యొక్క ప్రభావము వివరించారు. విద్యార్థి దశ నుంచి మహిళలు శారీరకము గాను, మానసికముగాను ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మంచి సమాజాన్ని నిర్మించాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమము ద్వారా సుమారు 480 మంది విద్యార్థినులకు వారి రక్త గ్రూపులను, హీమోగ్లోబిన్ శాతాన్ని పరీక్షించేస్తామని, రక్త హీనత ఉన్న విద్యార్థినులను గుర్తించి వైద్య సహాయాన్ని , మందులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇదే కార్యక్రమాన్ని తిరిగి తాము దత్తత తీసుకున్న గ్రామాలలో కూడా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి, డా. శాంతిప్రభ మాట్లాడుతూ రక్త హీనత లక్షణాలను , నివారణ చర్యలను , రక్త హీనతకు లోనుకాకుండా విద్యార్థి దశ నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కళాశాల మహిళా సాధికారత విభాగము కన్వీనర్ శ్రీమతి జి. శ్రీదేవి కళాశాలలో తాము అమలుచేస్తున్నవిద్యార్థి కేంద్రీకృత కార్యక్రమాలను విద్యార్థులు అందరు వినియోగించుకుని , మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమములో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక అధికారి డా.పి.వి. శ్రీనివాస్ , సిబ్బంది, కళాశాల ఆధ్యాపక, ఆధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ డివిజన్, గుంతకల్లు డివిజన్, హుబ్బళ్లి డివిజన్, గుంటూరు డివిజన్, నాందేడ్ డివిజన్, సికింద్రాబాద్ డివిజన్, సికింద్రాబాద్ వర్క్‌షాప్, మచిలీపట్నం

www.indianrailways.gov.in మరియు ireps.gov.in

ఇ-టెండర్ నోటీస్ నెం. డీఆర్ఎం/సవరణ/ఎస్ఏ/173/2022/ఇ.టి. తేదీ: 26.11.2022

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనుల కొరకు తేదీ : 19.11.2022 గం. 14.00 ల వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

1. ఇ-టెండర్ నెం.: 173 ఎల్ ఎస్‌ఐ 22 ఇటి ఐవి పేరు : ఎసిసి పిరుదు కిరికిరి- బాజిపి పట్టర్- 1) సికింద్ - బాజిపి ప్రేట్ఫారం నుండు కి.మీ. 506/26-28 కిపై ఎత్తు పెంపు మరియు ఎన్ ఎం ఎస్, పొరి మరియు మూడవ ప్రేట్ఫారిక్షి ఎంబర్ ప్రొటెక్ట్ ఫెన్సింగ్ 1X5.50X5.00మం వెడల్పుతో ఫ్రీ క్యాష్ లతిపి బాక్స్, సవరణంతో ఎలివేషను పంపింగం ప్రతిపాదిత రోడ్డు బండిస్తున్న (రోడ్డుయిలు) రిచ్చాను. 2) సెకిన్ - బాజిపి ప్రేట్ఫారం నుండు కి.మీ. 509/12-14 వద్ద ఎత్తు పెం. 115 (లం) అడ్. పొరి మరియు మూడవ ప్రైట్ఫారిక్షి ఎంబర్ ప్రొటెక్ట్ ఫెన్సింగ్ 1X5.50X5.00మం వెడల్పుతో ఫ్రీ క్యాష్ లతిపి బాక్స్, సవరణంతో ఎలివేషను పంపింగం ప్రతిపాదిత రోడ్డు బండిస్తున్న (రోడ్డుయిలు) రిచ్చాను. 3) సెకిన్ - బాజిపి ప్రేట్ఫారం నుండు కి.మీ. 533/4-6 వద్ద ఎత్తు పెం. 124 (లం) అడ్. పొరి మరియు మూడవ ప్రైట్ఫారిక్షి ఎంబర్ ప్రొటెక్ట్ ఫెన్సింగ్ 1X5.50X5.00మం వెడల్పుతో ఫ్రీ క్యాష్ లతిపి బాక్స్, సవరణంతో ఎలివేషను పంపింగం ప్రతిపాదిత రోడ్డు బండిస్తున్న (రోడ్డుయిలు) రిచ్చాను. 4) సెకిన్ - బాజిపి ప్రేట్ఫారం నుండు కి.మీ. 552/0-2 వద్ద ఎత్తు పెం. 134 (లం) అడ్. పొరి మరియు మూడవ ప్రైట్ఫారిక్షి ఎంబర్ ప్రొటెక్ట్ ఫెన్సింగ్ 1X5.50X5.00మం వెడల్పుతో ఫ్రీ క్యాష్ లతిపి బాక్స్, సవరణంతో ఎలివేషను పంపింగం ప్రతిపాదిత రోడ్డు బండిస్తున్న (రోడ్డుయిలు) రిచ్చాను. 5) సెకిన్- కొ పిఠాపురం నుండు కి.మీ. 562/8-10 వద్ద ఎత్తు పెం. 138 (లం) అడ్. పొరి మరియు మూడవ ప్రైట్ఫారిక్షి ఎంబర్ ప్రొటెక్ట్ ఫెన్సింగ్ మరియు ఫాలంపెం. లిందరు విలువ: రూ 39,79,24,203/- ధరావత్తు: రూ 21,39,700/- పూర్తి చేయు కాలము వెలలలో: 12 నెలలకాల కాలం వెలలలో: 36

1. టెండరు కాదులు ఈ-టెండరింగ్ విధానంలో కుమ్మపే పాల్గొనవలెను. మున్నుముందే ఇవ్వు ఏరాబోయేయుక్తు. 2. టెక్నికల్ టెండరుదారులందరూ ధరావత్తుకు బదిలీకై ఫ్లెటిని ద్వారా మాత్రమే చేయుటకుపెండగా కోరబడినది. 3. ఎటువంటి కారణము చూపకుండా ఈ టెండరులు రద్దు చేయుకొను అధికారమును రైల్వే పాందు పరచుకొనిన యున్నది. 4. టెక్నికల్ టెండరుదారులందరూ ఐఎన్‌టిమెన్ గుర్తింపు పంత్రము పాంద టెండరుతో జాబుగా సమర్పించవలసిందిగా సూచించడమైనది.

ఎసిఎం.డిఆఎం/కో-ఆర్డినేషన్

A1396 సికింద్రాబాద్

టెండరు పూరణలు/పరిరణలు/ విజయధరలు, మరియు టెండరు డాక్యుమెంట్లు కొనిదేశీంచి కొరకు వెబ్సైట్ "http://www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

మహిళలపై హింస, లైంగిక వేధింపుల నిర్మూలనపై అంతర్జాతీయ ప్రక్షాళనవాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అనకాపల్లిజిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో మహిళలపై జరుగు హింస -పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిర్మూలన పై అంతర్జాతీయ పక్షోత్సవాలు లో భాగంగా స్థానిక గవరపాలెం ఆదినారాయణ మహిళా కళాశాల లో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు . దీనికి ముఖ్య అతిథిగా అనకాపల్లి దిశ సబ్‌ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాములమ్మ ,టౌన్ పోలీస్ ఏఎస్ఐ మణి కుమారి పాల్గొన్నారు. దిశా చట్టం పై హెల్ప్ లైన్ కాల్స్ మొదలైన వాటి గురించి అవగాహన కల్పించారు. కుమారి వల్లభాపురం యశస్విని లాయర్ పాల్గొని చట్టాల పట్ల అవగాహన కల్పించారు, దీనిలో 300 మంది మహిళా విద్యార్థులు గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు మహిళా పోలీసులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్టెక్ నికిత, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పనిచేస్తున్న కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపల్ రూప సిడిపిఓ ప్రభావతి , ప్రొబేషన్ డైరెక్టర్ సీతా మహలక్ష్మి డొమెస్టిక్ వయొలెన్స్ యాక్ట్ కౌన్సిలర్ బి.డి.జ్యోతి లత ,ఐ సి పి ఎస్ సిబ్బంది రమేష్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వాలంటీర్లకు క్విజ్ పోటీలు, గెస్ట్ లెక్చర్ నిర్వహించిని జేఎన్‌టీయూకే

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జెఎన్‌టియుకె ప్రాంగణంలో డి.26.11.2022 శనివారం ఉదయం 73వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం సూచనల ప్రకారం జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు క్విజ్ పోటీలు, భారత రాజ్యాంగంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రా.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్ విచ్చేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రా.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్ విద్యార్థులుద్దేశించి మాట్లాడుతూ భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి సమానత్వ హక్కులు కల్పించడం జరిగిందన్నారు.

ఈ నేపథ్యంలో ప్రిన్సిపాల్ భారత రాజ్యాంగ ప్రవేశికను ప్రతి ఒక్కరి చేత చదివించి ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో యుసిఇకె ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు డా.కె.దుర్గాంగారావు, శ్రీమతి కె.ధూన్సిరాణి, శ్రీమతి బి.లక్ష్మీమానస, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డైట్ 'లో భారత రాజ్యాంగ దినోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి జిల్లా జడ్జి ఏస్ ఎం ఫణి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో వచ్చిన చట్టాలు, చట్ట సవరణల గురించి ఆర్టికల్ 360 గురించి క్షుణ్ణంగా వివరించారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి గంగరాజు తమ ప్రసంగంలో రిజిస్ట్రేషన్ చట్టం గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ నరసింహ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవించడం మన విధి,రాజ్యాంగ స్ఫూర్తితో పని చేయాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రతి భారతీయ పౌరుడు రాజ్యాంగాన్ని విధిగా గౌరవించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపు నిచ్చారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1949 నవంబర్ 26 న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తరువాత 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని చెప్పారు. అందరం రాజ్యాంగ బద్ధంగా విధులు నిర్వహించాలన్నారు. తరువాత రాజ్యాంగ ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఆర్డీవో చిన్ని కృష్ణ ఏ.వో. శ్రీనివాసరావు వివిధ కార్యాలయాల పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

అలూమ్ని ఆడిటోరియంలో బీటెక్ విద్యార్థులకు ఓరియెంటేషన్ సెషన్ కార్యక్రమం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం ఉదయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు అలూమ్ని ఆడిటోరియం నందు ఓరియంటేషన్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రా.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) ప్రా.యు.వి.రత్నకుమార్ అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రా.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులు మొదటి సంవత్సరం నుండి పాఠ్యాంశాలను ప్రయోగ పద్ధతిలో అభ్యసించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థులు మెరుగైన ఉపాధి అవకాశాలు పొందిచేలా సాంకేతిక నైపుణ్యాలపై పట్టు సాధించాలన్నారు.

అనంతరం ఈసిఈ విభాగం ప్రొఫెసర్‌లు డా.ఎస్.శ్రీనివాసకుమార్, డా.కె.పద్మరాజు, మ్యాథమెటిక్స్ విభాగం ప్రొఫెసర్ డా.జి.ఎ.ఎస్.ఆర్.దీక్షితులు ఓరియంటేషన్ సెషన్‌లో రీసెర్చ్‌పర్సన్‌లుగా వ్యవహరించి విద్యార్థులకు సాంకేతికపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) ప్రా.కె.మీరాసాహెబ్, విభాగాధిపతులు ప్రా.డి.కోటేశ్వరరావు (సివిల్), ప్రా.కె.రవీంద్ర (ఈఈఈ), ప్రా.ఎస్.మోహనరావు (మెకా నికల్), ప్రా.ఎస్.బాలాజీ (ఈసిఈ), డా.ఇ.శ్రీనివాసరావు (సిఎసిఈ), డా.కె.కృష్ణభాస్కర్ (సిఇకెమిసిఇ), మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా అక్రమ రవాణా చేయడం చట్ట రిత్యా నేరం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వాహనాలపై నాటు సారా అక్రమ రవాణా చేయడం చట్ట రిత్యా నేరమని పార్వతీపురం టౌన్ ఎస్ ఐ పకృద్దీన్ అన్నారు. శనివారం ఆర్ టి సి కాంప్లెక్స్ ఎదురుగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పి విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్ మరియు డిఎస్పి సుభాష్ ఆదేశాల ప్రకారం ప్రతి శనివారం రోడ్డు ప్రమాదాల రహిత దినముగా ఆచరించే క్రమంలో ఈరోజు పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఆర్ సి ఎం చర్చి ప్రాంగణంలో ఆటో వర్కర్లకు ఇతర వాహనదారులకు మీటింగ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణ దిశగామెలిమిరి ప్రయాణికులను ఆటోలో ఎక్కించడంపర్రం సేవించి వాహనం నడపడం

అజాగ్రత్తగా అతివేగంగా వాహనాలు నడపడం

ఆటోలో డ్రైవర్ పక్కన ప్రయాణికులు ఎక్కించుకోవడం

నాటు సారా అక్రమ రవాణా చేయటం

స్కూల్ పిల్లలను రవాణా చేసేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడంఆటో అద్దాలపై అనధికారమైన స్టిక్కర్లను అతికించడంప్రయాణికుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు గుంజడం మానుకోవాలని లేనిపక్షంలో పోలీసు వారు కఠినమైన చర్యలు తీసుకుంటారని వారికి తెలియజేయడమైనది.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



అరకోవ, (విశాఖ సమాచారమ్): భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా ఐద్వా అరకోవ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షులు బి. పద్మ మాట్లాడుతూ బిజెపి అధికారం లో కి వచ్చిన తరువాత భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని అన్నారు. మనది లౌకిక రాజ్యం. భారత దేశంలో అనేక జాతులు, మతాలు, వివిధ భాషలు, భిన్న సంస్కృతులు వున్న దేశం. బిజెపి మోడీ ప్రభుత్వం ఈ దేశం హిందువులు తప్ప ఇంకా ఎవరూ ఉండకూడదు అని చెబుతుంది. స్త్రీ, పురుషులు సమానమే రాజ్యాంగం చెబుతుంది. కాని స్త్రీలకు ఉన్న హక్కులు కాలరాస్తుంది. జీవించే హక్కు, జన్మించే హక్కు కూడా ను కోల్పోతున్నారు. రాష్ట్రాల హక్కులను హరించేస్తుంది మోడీ ప్రభుత్వం. రాజ్యంగం స్థేస్ లో మనువాదా న్ని తీసుకు రావాలని ప్రయత్నిస్తునిస్తుంది. బిజెపి కుట్ర లను తిప్పి కొట్టాలని పిలుపునిస్తుంది. ఈ కార్యక్రమం లో జోన్ అధ్యక్షులు ఎస్. రంగమ్మ, కార్యదర్శి గౌరి, ఆర్. రవణమ్మ , బి.సూర్యామణి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ భారత ప్రధానమంత్రి వి.పి. సింగ్ వర్ధంతి (నవంబర్ 27)

విశ్వనాథ ప్రతాప్ సింగ్ భారత దేశానికి ఏడవ ప్రధానిగా 1989-1990 మధ్యకాలంలో పనిచేశారు. మండల్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో వెనుకబడిన కులాలు 27 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించిన ప్రధాని. వీరు1931 జూన్ 24 న మండా ఎస్టేట్ ను పరిపాలించిన రాజపుత్ర జమీందారీ కుటుంబంలో జన్మించారు. డెహ్రాడూన్ లోని కలనల్ బ్రౌన్ కేంబ్రిడ్జ్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేశారు. అలహాబాద్, పుణే విశ్వవిద్యాలయాల్లో చదివారు. 1969 లో ఉత్తరప్రదేశ్ శాసనసభ కు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికయ్యారు. 1971 లో లోక్ సభకు ఎన్నికైనారు. 1974 లో ప్రధాని ఇందిరాగాంధీ మంత్రివర్గంలో వాణిజ్య శాఖ ఉప మంత్రిగా ఎన్నుకోబడ్డారు. 1976 నుండి 1977 వరకు వాణిజ్య శాఖామంత్రిగా తన సేవలందించారు. 1980 లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమితులైనారు. 1982 వరకు ఆయన ఆ పదవిలో ఉన్నారు. తరువాత రాజీనామా చేశారు. 1983 లో తిరిగి వాణిజ్య శాఖ మంత్రిగా పనిచేశారు. 1984 సార్వత్రిక ఎన్నికల తరువాత భారతదేశ 10 వ కేబినెట్ లో ఆర్థిక మంత్రిగా రాజీవ్ మంత్రి వర్గంలో కి ఎన్నుకోబడ్డారు. 1987 దేశ రక్షణ శాఖా మంత్రిగా ఎన్నుకోబడ్డారు. బోఫోర్స్ కుంభకోణం అంశం రాజీవ్ ప్రభుత్వాన్ని కుదిపేసిన క్రమంలో వి పి సింగ్ క్యాబినెట్ నుండి తొలగించబడ్డారు. దాని కారణంగా ఆయన కాంగ్రెస్ సభ్యత్వానికి, లోక్ సభకు రాజినామా చేశారు. ఆయన జన మోర్చా పేరుతో ఒక రాజకీయ పార్టిని స్థాపించారు. అలహాబాద్ లోక్ సభ ఎన్నికల్లో నిలిచి గెలిచారు. 1988 అక్టోబర్ 11 రాజీవ్ గాంధీ వ్యతిరేకించే పార్టీలు కలిసి జనతాదళ్ ను స్థాపించారు. అందులో సింగ్, జన మోర్చా కూడా ఉంది. వివి సింగ్ జనతాదళ్ అధ్యక్షులైనారు. డి ఎం కె, టీడీపీ,అసోం గణపరిషత్ వంటి ప్రాంతీయ పార్టీ లతో కలిసి నేషనల్ ప్రంట్ పేరుతో సంకీర్ణ దళం ఏర్పడింది. దీనికి ఎన్టీఆర్ అధ్యక్షునిగా, వి పి సింగ్ కన్వినర్‌గా వ్యవహరించి ఉపేంద్ర జనరల్ సెక్రెటరీ గా నియమితులయ్యారు. 1989 డిసెంబర్ 2 నేషనల్ ప్రంట్ ప్రభుత్వం ఏర్పడింది. 1989 లో వి పి సింగ్ భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1990 నవంబర్ 10 వరకు ఆయన ప్రధానిగా ఉన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో భారత సరిహద్దు లో యుద్ధాన్ని ప్రారంభించేందుకు జెనజీర్ నేతృత్వం లోని పాకిస్తాన్ చేసిన ప్రయత్నాలను అడ్డుకున్నారు. మండల్ కమిషన్ కు ఆమోదముద్ర చేశారు. 1990లో భారత ఉత్తరాది రాష్ట్రాలలో బీజేపీ అధ్యక్షులు లాల్ కృష్ణ అద్వానీ చేపట్టిన రథయాత్రను అడ్డుకోవడం తో ఆయన ప్రభుత్వానికి బీజేపీ మద్దతు ఉపసంహరించుకుంది. దీంతో సింగ్ లోక్ సభలో అవిశ్వాస తీర్మానం ఎదుర్కొన్నారు. ఆయన 1990 నవంబర్ 7 న ప్రధాన మంత్రి పదవికి రాజినామా చేశారు. తరువాత 2006 లో 'జన్ మోర్చా' పార్టీ స్థాపించి రాజ్ బబ్బర్ ను అధ్యక్షులుగా నియమించారు. 2007 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ఆ పార్టీ ఒక్క అసెంబ్లీ సీట్ ను కూడా సాధించలేక పోయింది. రాజ్ బబ్బర్ కాంగ్రెస్ లో చేరారు. మూత్ర పిండాల వ్యాధి తో బాధపడుతూ వి పి సింగ్ 2008 నవంబర్ 27 న మరణించారు. వి పి సింగ్ పెద్ద కుమారుడు అజేయ ప్రతాప్ సింగ్ పార్టీ బాధ్యతలు చేపట్టి 2009 లో పార్టీ పేరు 'నేషనల్ జన మోర్చా' గా మార్చారు. ఒక నెల వ్యవధిలో దీనిని భారత జాతీయ కాంగ్రెస్ లో విలీనం చేశారు.

డా. జె.వి.ప్రమోద్ కుమార్, పైడిమెట్ల.
9490833108

విషాదంలోనూ.. విజేతగా నిలిచిన ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు కుమార్తె

తండ్రి మృతదేహం పద్ద రోదిస్తున్న కృతిక.. సాధించిన పతకాలతో ఇలా..

గొత్తికోయల చేతిలో అటవీ అధికారి హత్యకు గురైన ఉదంతం అందరినీ కదిలించింది. ఆ ఘటనతో ఆయన కటుంబసభ్యులు, తోటి ఉద్యోగులు కన్నీరుమున్నీరయ్యారు. వారు రోదిస్తున్న దృశ్యాలు చూసిన ప్రతిఒక్కరి హృదయాలు బరువెక్కాయి.కొత్తగూడెం సాంస్కృతికం, న్యూస్‌టుడే: గొత్తికోయల చేతిలో అటవీ అధికారి హత్యకు గురైన ఉదంతం అందరినీ కదిలించింది. ఆ ఘటనతో ఆయన కటుంబసభ్యులు, తోటి ఉద్యోగులు కన్నీరుమున్నీరయ్యారు. వారు రోదిస్తున్న దృశ్యాలు చూసిన ప్రతిఒక్కరి హృదయాలు బరువెక్కాయి. ఆ విషాదం ఇంకా రాష్ట్ర ప్రజల మనసుల్లోంచి చెరిగిపోలేదు. ఆయన కుటుంబం ఇంకా తేరుకోలేదు. కానీ తండ్రి అమరుడైన నాలుగో రోజునే ఆయన కుమార్తె క్రీడా పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచింది. రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. తండ్రికి తగిన తనయ అని నిరూపించుకుంది. ఆ చిన్నారి మనోధైర్యం ముందు ఓటమి తల వంచింది. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం ఈర్లపూడికి చెందిన ఎఫ్ఆర్వో సీహెచ్ శ్రీనివాసరావు ఈ నెల 22న గొత్తికోయల చేతిలో దారుణ హత్యకు గురైన విషయం విదితమే. తండ్రి ప్రోత్సాహంతో అథ్లెటిక్స్‌లో రాణిస్తున్న కుమార్తె కృతిక (10).. ఇలాంటి పరిస్థితుల్లోనూ మనోధైర్యం చాటుకుంది. కొత్తగూడెంలో శుక్రవారం జరిగిన ఉమ్మడి ఖమ్మం సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్‌కు బంధువుల సాయంతో హాజరైంది. అండర్-10 విభాగంలో లాంగ్‌జంప్‌లో స్వర్ణం, 100 మీటర్ల పరుగులో రజతం కైవసం చేసుకుంది. డిసెంబరు 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా నిర్వాహకులు, కోచ్‌లు చిన్నారి మనోస్థైర్యాన్ని ఎంతగానో మెచ్చుకున్నారు. కృతిక ప్రస్తుతం ఆరో తరగతి చదువుకుంటోంది.

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆర్డీఓ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 73వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి ఇతర అధికారులు భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ సిబ్బందితో రాజ్యాంగ పీఠిక లో పొందిపరిచిన ప్రతిజ్ఞ ను ప్రమాణం చేయించారు.

ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత స్వర్గీయ అంబేద్కర్ ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని,రాజ్యాంగ విలువలను,ప్రతిష్టతను ప్రతి ఒక్కరూ గుర్తుకు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు , సూపరింటెండెంట్ లు , కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

క్షణికావేశంలో కత్తితో దాడి.. ఒకరు మృతి

చింతపల్లి, అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): క్షణికావేశంలో జరిగిన ఘర్షణలో ఒక యువకుడు బలి అయిన సంఘటన మండలంలోని లోతుగెడ్డ పంచాయతీ కేంద్రంలో చోటుచేసుకుంది. ముందుగా అందిన సమాచారం మేరకు లోతుగడ్డ గ్రామానికి చెందిన పీ శ్రీనివాసరావు, ఎస్ దిలీప్ కుమార్ (బాబి) ల మధ్య శుక్రవారం మాట మాట పెరిగి ఘర్షణ చోటు చేసుకుంది. క్షణికావేశానికి లోనైన దిలీప్ కుమార్ శ్రీనివాసరావు పై కోడి కత్తి తో దాడికి పాల్పడ్డాడు. ఈ ఘర్షణలో శ్రీనివాసరావు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన శ్రీనివాసరావును చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖ కేజీహెచ్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిసింది. ఈ సంఘటనపై అన్నవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు మృతుడు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి సంక్షేమ పథకాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. దేవరపల్లి మండలం తారువ గ్రామ సచివాలయం పరిధిలోని చిననందిపల్లి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలతో ప్రజలు పొందిన లబ్ధిని వారికి వివరించారు. కరపత్రాలను అందించారు. ప్రభుత్వ పథకాల అమలుపై, అధికారుల సచివాల సిబ్బంది సకాలంలో సహకరిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలతో పేదల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు పలు గ్రామాలలో ప్రజల సహకారంతో సచివాల పరిధిలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతూ ఉందని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు పార్టీ, కులం, మతం వర్గ భేదం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందించడం తమ ప్రభుత్వానికే చెల్లిందన్నారు.గ్రామంలో అసంపూర్ణంగా ఉన్న కమ్యూనిటీ హాల్ ను నాలుగు లక్షల రూపాయలతో పూర్తి చేశారు. గడప గడపకు కార్యక్రమంలో మంత్రి ఈ హాల్ ను ప్రారంభించారు. అనతరం అంగన్వాడీ కేంద్రంన్ని దర్శించి చిన్నారులతో మమేకమయ్యారు.

71 లక్షల రూపాయలతో చిననంది పల్లి గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటికి నీటి సౌలభయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గ్రామ పర్యటనలో గ్రామ భాగంగా పరిసరాలలో ఉన్న డ్రైనేజ్, సి.సి రోడ్డు, విద్యుత్ సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించారు.

సచివాలయం, వాలంటీర్ సిబ్బందికి ఆదేశాలు

తారువ సచివాలయం ఫైలెట్ ప్రొజెక్ట్ గా తీసుకుని పరిధి లోని గ్రామాల అభివృద్ధి పాటుపడాలని, సమస్యలపై సమగ్ర సర్వే సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా పర్యవేక్షణ చేయాలని, వాలంటీర్ లు వారికి కేటాయించిన ఇళ్లకు మరింత అనువైన సేవ చేయాలని పిల్లునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏయూలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏయూ న్యాయ కళాశాలవద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసారు. విద్యార్థులతో రాజ్యాంగ ప్రవేశికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. భారత దేశానికి అవసరమైన సుదృఢమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని ప్రశంసించారు. దశాబ్దాలు గడచినా ఆయన అందించిన రాజ్యాంగం నేటికీ దేశానికి వెన్నెముకగా నిలుస్తోందన్నారు. ప్రపంచ దేశాలకే ఆదర్శంగా ప్రజాస్వామ్య పరిపాలన సాగడానికి రాజ్యాంగమే ముఖ్య కారణమన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య వి.విజయలక్ష్మి, టి.శోభశ్రీ, అంబేద్కర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ జేమ్స్ స్టీఫెన్, పాలక మండలి సభ్యులు డాక్టర్ కృష్ణమంజరి పవార్,సిడిసి డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, ఆచార్యులు పి.ఆర్జున్, టి.షారోన్ రాజు,టి.వెంకట కృష్ణ, ఎన్.ఏ.డి పాల్, పి.ప్రేమానందం, కె.బసవయ్య, సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, ఎన్.ఎం యుగంధర్,ఎన్.విజయ్ మోహన్, ఎస్.హరనాథ్, సీతామాణిక్యం, పల్లవి, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేజనా ఐక్యవేదిక ఆధ్వర్యంలో 72వ రాజ్యాంగ దినోత్సవాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ సర్వేజనా ఐక్యవేదిక వ్యవస్థాపకుడు పరమేష్(పరి) ఆధ్వర్యంలో 72వ భారత రాజ్యాంగ దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయంలో గర్భిణీలకు పండ్లు , రొట్టెలు పంపిణీ చేశారు .అనంతరం రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించి యువకులతో రక్తదానాన్ని కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జరుగునున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గంటి రవి కుమార్ మాట్లాడుతూ నేడు భారతీయ పౌరులు అందరు కూడా పండుగ చేసుకునే రోజు అని ప్రపంచం నలువైపులా నుండి భారతదేశం వైపు చూస్తున్నారు అంటే దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారతదేశ పౌరులు అందరూ గర్వించదగ్గ వ్యక్తి ప్రపంచంలో అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రచించి దేశానికి అందించారు. ప్రతి పౌరుడు కుల మతాలకు అతీతంగా సమ సమాజ స్థాపనకు దేశ అభివృద్ధికై పాటుపడాలని ఒక మహోన్నతమైన గ్రంథాన్ని మనకి అందించారన్నారు.జై భీం సేన అధ్యక్షులు రేబాక మధుబాబు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 60 దేశాలు పర్యటించి వాటి స్థితిగతులను పరిశీలించి అందులో 8 రాజ్యాల రాజ్యాంగాన్ని పరిశీలించి వాటిని క్షుణ్ణంగా అధ్యయనం చేసి రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఓదిరి రమణ, వాకాడ వాసు, రాపోలు సత్యనారాయణ, పెంటకోట వాసు, బుద్ధా కిషోర్, సదా తరుణ్, సంపంతు, రాజు, శంకర్, దివాకర్,పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వద్దంటే.. నిలిపేస్తాం: మంత్రి ధర్మాన

సంక్షేమ పథకాల ద్వారా ఇస్తున్న డబ్బులను ప్రజలు అపేయాలని చెబితే.. వెంటనే నిలుపుదల చేస్తామని మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యానించారు. శ్రీకాకుళం పెద్ద రెల్లివీధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి ధర్మాన పాల్గొన్నారు. రాష్ట్రంలో అందరూ సంతోషంగా ఉన్నారంటే.. సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే కారణమన్నారు. ఎన్నికల సమయం కాకపోయినా.. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే ఈ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. సంక్షేమ పథకాల అమలు తీరును తెదేపా నాయకులు విమర్శిస్తున్నారన్న మంత్రి ధర్మాన.. దేశమంతా నిత్యావసరాల ధరలు ఒకే విధంగా ఉన్నాయన్నారు.

జగనన్న గోరుముద్ద తిని 25 మంది విద్యార్థులకు అస్వస్థత

కదిరి అసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

కదిరి పట్టణం: శ్రీసత్యసాయి జిల్లా కదిరి పాఠశాలలో జగనన్న గోరుముద్ద తిన్న 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. కదిరి వీవర్స్ కాలనీలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో 148 మంది విద్యార్థులు చదువుతున్నారు. శుక్రవారం పాఠశాలకు 121 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం పాఠశాలలో వండిన భోజనం మాడిపోయి ఉండటాన్ని గుర్తించిన విద్యార్థులు.. ప్రధానోపాధ్యాయురాలు లావణ్య దృష్టికి తీసుకెళ్లారు. తిరిగి వండాలని ఆమె భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. కొత్తగా వండిన భోజనం ఉడకకముందే పిల్లలకు వడ్డించారు. తిన్న 8మంది విద్యార్థులు వాంతులు, కడుపు నొప్పితో బాధపడ్డారు. వారిని ఉపాధ్యాయ సిబ్బంది ఆటోలో కదిరి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. మరో 17 మంది పిల్లలు అస్వస్థతకు గురవడంతో వారినీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. భోజనం సరిగా ఉడకక పోవడం, ఆహార పదార్థాల నాణ్యతవంటి కారణాలతో పిల్లలు అస్వస్థతకు గురై ఉండొచ్చని జిల్లా వైద్యాధికారి ఎస్వీ కృష్ణారెడ్డి తెలిపారు. ఆసుపత్రిలో విద్యార్థులను ఆయన పరామర్శించారు. విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. తెదేపా మాజీ శాసనసభ్యుడు చాంద్‌బాషా, పార్టీ నాయకులు, సీపీఐ నాయకులు విద్యార్థులను పరామర్శించారు.

నిత్య అన్నదాన పథకానికి లక్ష రూపాయలు విరాళం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్త రాంధ్ర ప్రజల ఎల్ల వేల్పు అయిన అనకాపల్లిశ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి శనివారం డాక్టర్ పీలా శ్రీకాంత్ అనూష దంపతులు లక్ష రూపాయల విరాళము అందజేశారు. దేవదాయ శాఖ జిల్లా అధికారి బుద్ధ లక్ష్మీ నగేష్ కు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

ఆహ్వానం

అఖిల భారతీయ సాహిత్య పరిషత్, విశాఖ శాఖ,
సహృదయ సాహితి సంయుక్త ఆధ్వర్యంలో
మహాకవి గురజాడ వర్ధంతి సందర్భంగా గ్రంథావిష్కరణ సభ
30-11-2022, బుధవారం సాయంత్రం 5.45 నిమిషాలకు
బివికె కళాశాల, ద్వారకానగర్

గురజాడ కథలు - సంస్కరణ దృక్పథం

రచన : ఆచార్య వెలమల సిమ్మన్న

సభాధ్యక్షులు : డా. డి.వి. సూర్యారావు
ప్రముఖ సాహితీవేత్త
అధ్యక్షులు, అ.భా.సా. పరిషత్, విశాఖ

ముఖ్యఅతిథి, ఆవిష్కర్త : ఆచార్య డా॥ జి. నాగేశ్వరరావు
పూర్వ ఉప కులపతి, ఆంధ్ర విశ్వకళాపరిషత్
అధ్యక్షులు, విద్యాభారతి, ఆంధ్రప్రదేశ్

గౌరవ అతిథి : డా॥ మోపిదేవి విజయగోపాల్
గురజాడ ముని మనుమలు, కవి, మానసిక వైద్యులు
ప్రాంత సంయోజకులు, అ.భా.సా. పరిషత్

విశిష్ట అతిథి : శ్రీ ద్విభాష్యం రాజేశ్వరరావు
ప్రముఖ కథా, నవలా రచయిత

గ్రంథ సమీక్ష : శ్రీ జయంతి ప్రకాశశర్మ
ప్రముఖ కథా రచయిత

అందరూ తప్పక పాల్గొనగలరు

శేఖరమంత్రి ప్రభాకర్
కార్యదర్శి, అ.భా.సా. పరిషత్
అధ్యక్షులు, సహృదయ సాహితి

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.